# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

గురువారం 23 అక్టోబర్ 2025    14 పేజీలు

సూర్య 19వ వసంతంలోకి


### రైతులు పండించిన చివరి గింజ వరకు

# ధాన్యం కొనుగోలు చేస్తాం

- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి, మద్దతు ధర పొందాలి.
- రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లకు రూ. 20 వేల కోట్లు వెచ్చిస్తున్నాం..
- రైతులకు అందుబాటులో కేంద్రాల ఏర్పాటు
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య చందుర్తి**



రైతులు పండించిన చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం అని ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. చందుర్తి మండలం సనుగులలో సింగిల్ విండో ఆధ్వ ర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, బుధవారం ప్రభుత్వ విప్ ముఖ్య అతిథిగా హాజరై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 240 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధి కారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ 17 శాతం ఉండేలా (మిగతా 2లో)



# వంతెన వెతలు...

- ఏళ్లు గడిచిన పూర్తికాని వంతెన నిర్మాణం
- అసంపూర్తి వంతెనతో తీవ్ర అవస్థలు
- వంతెన నిర్మాణం పూర్తయ్యేనా...?

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట -లింగన్నపేట గ్రామాల మధ్యలో మానేరు వాగుపై వంతెన పనులు ఏళ్లు గడుస్తున్న ముందుకు సాగడం లేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం లో వాగుపై వంతెన నిర్మాణానికి రూ. 10.50 కోట్లు మంజూరయ్యాయి.బిఆర్ఎస్ హయాంలో శంకుస్థాపన జరిగింది. టెండర్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి.. కొన్ని పిల్లర్లు మాత్రమే నిర్మించారు. రెండేళ్లు దాటిన 10 శాతం పనులు మాత్రమే పూర్తయ్యాయి. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పక్కనే ఏర్పాటుచేసిన తాత్కాలిక మట్టి రోడ్డు కొట్టుకుపోయింది. దాదాపు రెండు నెలలు గడుస్తున్న కాంట్రాక్టర్ పనులు ప్రారంభించడం లేదు. తాత్కాలిక మట్టి రోడ్డు ఏర్పాటు చేయకపోవడంతో మండల కేంద్రానికి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. దీంతో కామారెడ్డి సిద్దిపేట బస్సులు (మిగతా 2లో)

### భూ భారతి చట్టంపై జీపివోలకు

# సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

భూ భారతి చట్టంపై జీపివోలకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. బుధవారం జగిత్యాల సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో 218 మంది నూతన జీపివోలకు భూ భారతి చట్టంపై శిక్షణ అవగాహన విధి నిర్వహణ బాధ్యతల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రెవిన్యూ క్లస్టర్ కు ఒక గ్రామ పాలనాధికారి ( జీపివో ) ఉంటారని తెలిపారు. గ్రామ పాలనాధికారులు రికార్డుల నిర్వహణ, భూమి హక్కుల రికార్డు, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, వారసత్వంగా వచ్చిన భూములను మ్యూటేషన్, (మిగతా 2లో)



### కఠినమైన పాఠ్యాంశాలు నేర్పించేందుకు

# "బుధవారం బోధన"



- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- మధ్యాహ్న భోజనం నాణ్యత పరిశీలన
- విద్యార్థులతో కలిసి భోజనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

విద్యార్థులకు కఠినమైన పాఠ్యాంశాలను నేర్పించేందుకు బుధవారం బోధన కార్యక్రమం (మిగతా 2లో)



### రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్‌గా

# గరీమా అగర్వాల్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజన్న సిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా గరీమా అగర్వాల్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం సిద్దిపేట జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పని చేస్తున్న గరీమ అగర్వాల్ 2019 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి. గత కొంతకాలంగా రాజన్న సిరిసిల్ల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లేకపోవడంతో ఆ స్థానానికి గరిమ అగర్వాల్ నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.




సూర్య



# రైతులు పండించిన చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలు చేస్తాం

**(మొదటి పేజీ తరువాయి)**

చూసుకోవాలని సూచించారు.రైతులకు వారికి ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

**- రూ. 20 వేల కోట్ల రుణమాఫీ..**

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రూ. 20 వేల కోట్ల రుణమాఫీ చేసిందని వెల్లడించారు. నూతన రేషన్ కార్డులు జారీ చేశామని, ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేశామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని, రహదారులు నిర్మిస్తున్నామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి, విస్తరణకు అందరి సలహాలు, సూచనల మేరకు ముందుకు వెళ్తున్నామని వివరించారు. రాజన్నకు విశేష పూజలు, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారుఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ పాలక వర్గం కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు హమాలీ సంఘాల నాయకులు, సింగల్ విండో సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కఠినమైన పాఠ్యాంశాలు నేర్పించేందుకు "బుధవారం బోధన"

**(మొదటి పేజీ తరువాయి)**

ఉపకరిస్తుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లావ్యాప్తంగా ప్రతి బుధవారం అన్ని పాఠశాలల్లో బుధవారం బోధన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బోధన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పర్యవేక్షించారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 9వ తరగతి విద్యార్థులతో పాఠాలు చదివించారు. ప్రతి విద్యార్థితో పాఠాన్ని చదివిస్తూ స్పష్టంగా అర్థవంతంగా చదివేందుకు మెళకువలు నేర్పారు. ప్రతి విద్యార్థి నోట్ బుక్ లో రైటింగ్ తీరును



పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బుధవారం బోధనలో ఏదైనా సబ్జెక్టులోని కఠినమైన పాఠాన్ని ఎంచుకొని చదవాలని అన్నారు. శ్రద్ధ అంకితభావంతో నేర్చుకోవాలని సూచించారు. బుధవారం బోధన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్య ఇస్తూ కఠినమైన పాఠాల పట్ల దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

**- విద్యార్థులతో కలిసి భోజనం**

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్ పిల్లలకు కొన్ని సూచనలు చేశారు. కూరలు ఎక్కువగా తినాలని, ఆకుకూరలు, గుడ్లు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. ఏ ఆహార పదార్థాల్లో ఏ పోషకాలు ఉంటాయని విద్యార్థులను ప్రశ్నిస్తూ వారికి వివరించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏవైనా అవసరాలు ఉంటే వెంటనే కల్పించాలని విద్యాధికారిని ఆదేశించారు. విద్యార్థులు చేతులు కడుక్కునే చోట నల్లాలు లేకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేష్, ఎంఈఓ రవీందర్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సదస్సులో ప్రసంగించిన డాక్టర్ శ్రీరాములు

**- అంతర్జాతీయంగా ఎదిగిన రాంపూర్ ఖ్యాతి**

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఆస్ట్రేలియాలోని మేల్ బోర్న్ లో జరుగుతున్న ఇంటర్నేషనల్ అకాడమి ఆఫ్ రీసెర్చ్ ఇన్ ఇండిజీనస్ మేనేజ్‌మెంట్ అండ్ ఆర్గనైజేషనల్ స్టడీస్ – (ఐ.ఏ.ఆర్.ఐ.ఎం.ఒ.ఎస్) కాన్ఫరెన్స్–2025లో భారతదేశం తరపున పాల్గొని డాక్టర్ గోసికొండ శ్రీరాములు ప్రసంగించి అంతర్జాతీయ స్థాయిలో హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ ఖ్యాతిని నిలబెట్టాడు. హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ గోసికొండ శ్రీరాములు వారణాసిలోని హిందూ బెనారస్ విశ్వవిద్యాలయంలో సామాజిక శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నాడు. ఆయన ఈనెల 21 నుండి 23 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయంలోని దిలిన్ దువా





సెంటర్ ఫర్ ఇండిజీనస్ బిజినెస్ లీడర్‌షిప్‌లో 2025 లో స్వదేశీ నిర్వహణ, సంస్థాగత అధ్యయనాల అంతర్జాతీయ అకాడమి ఆధ్వర్య ంలో సదస్సు జరుగుతుంది. ఈ సదస్సులో కెనడా, బ్రెజిల్, యునైటెడ్ కింగ్‌డమ్, ఫిన్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా వంటి దేశాల నుండి దాదాపు 60 మంది ప్రతినిధులు హాజరు కాగా భారతదేశం తరపున శ్రీరాములు హాజరయ్యారు. ఆయన "భారతదేశంలో రహస్యంగా జరిగే ఆధిపత్యాన్ని సినిమాగా ప్రదర్శించడం, గిరిజనుల ఉనికి, రాష్ట్రాధికారం, సాంస్కృతిక సంఘర్షణ మీద ఒక అన్వేషణ" అనే తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఈ అధ్యయనం కాంతారా చిత్రం పై సామాజిక శాస్త్ర దృక్పథాన్ని స్పృశిస్తూ, గిరిజన గుర్తింపు, ప్రభుత్వ అధికారం, సాంస్కృతిక రాజకీయాల సమ్మేళనాన్ని అన్వేషిస్తుందని వివరించారు. అంతర్జాతీయ వేదిక పై సామాజిక శాస్త్రంలో అనేక విషయాలపై ప్రసంగించిన శ్రీరాములు జిల్లాకే కాక దేశానికి గర్వకారణంగా నిలిచాడు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీరాములు ను పలువురు విద్యాభిమానులు అభినందించారు.

# ఘనంగా కొమరం భీమ్ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

ఆదివాసి ముద్దుబిడ్డ, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కొమరం భీమ్ 125వ జయంతి వేడుకలు బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కొమురం భీం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ మాట్లాడుతూ భారతదేశంలో ఆదివాసీల హక్కుల కోసం ఆదివాసీల పై నిజాం నవాబు సాగించిన దోపిడీ, దౌర్జన్యాలను ప్రశ్నిస్తూ వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన నాయకుడు కొమురం భీమ్ అని అన్నారు. 'జల్–జంగిల్–జమీన్' నినాదానికి ప్రతీకగా కొండ, కోనల్లో, ప్రకృతితో సహ జీవనం సాగించి ఆదివాసీ ప్రజలకు అడవి పై హక్కు సామాజిక న్యాయంలో భాగమని, రణభేరి మోగించింది కొమరం భీమ్ అని అన్నారు. నైజాం సర్కార్ గుండెల్లో సింహ స్వప్నంగా మారిన వ్యక్తి కొమురం భీం అని అన్నారు. ఈ సెమినార్ లో నగర కార్యదర్శి కోయాల అంజి, సంయుక్త కార్యదర్శి అభిలాష్, సాయి, చరణ్, సిద్దు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.





# ఘనంగా స్వేరోస్ డే వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం స్వేరోస్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం స్వేరోస్ జిల్లా అధికార ప్రతినిధి అకినపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ....అక్షరం, ఆరోగ్యం, ఆర్థికం, ఆత్మగౌరవం అనే నినాదాలతో స్వేరో మొదలైందని అన్నారు. పేద బిడ్డలకి ఉన్నత చదువులు ఇవ్వాలనే గొప్ప ఉద్దేశంతో ఎస్ఆర్ శంకరన్ స్థాపించిన గురుకులల్లో ఎంతో మంది ఉన్నత చదువులు చదువుతున్నారని అన్నారు. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కృషి తో మాలవత్ పూర్ణ, ఆనందులు ఎవరెస్ట్ శిఖరం ఎక్కగలిగారని అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వల్ల స్వేరోస్ అన్ని రంగాల్లో ముందుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి, వేల్పుల ప్రభాకర్, రామగిరి అంకూస్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై జీపీవోలకు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యూటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసుపుస్తకాలు, వివిధ రకాల రెవెన్యూ సర్వీసుల గురించి నూతన జీపివోలకు శిక్షణ అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.భూ భారతి చట్టంలోని ముఖ్యమైన సెక్షన్ల గురించి జీపివోలకు వివరించారు. అదేవిధంగా జీపివోలు గ్రామ పటం, ప్రాథమిక సమాచారం, నీరు, ఇసుక, ఇతర మైనింగ్ కార్యకలాపాలపై నియంత్రణతో పాటు, కులం, నివాసం,ఆదాయం, లోకల్ ఏరియా, ఇతర ధృవీకరణ పత్రాల మంజూరు కొరకు విచారణ నివేదిక లో క్రియాశీలంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.విలేజ్ మ్యాప్ ఖచ్చితంగా విధి నిర్వహణలో వెంట ఉండాలని, సెత్వార్, ఖాస్రా వంటి రికార్డులపై ఖచ్చితమైన అవగాహన కలిగి ఉండా లని సూచించారు.గ్రామాల్లోని ఇసుక, మట్టి అక్రమ రవాణా అరికట్టాల్సిన బాధ్యత జీపివోలదేనని తెలిపారు.జిల్లాలో టిప్పర్ లతో మట్టి, ఇసుక రవాణా కు అనుమతులు లేవని, స్థానిక తహసీల్దార్ అనుమతులతో ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ట్రాక్టర్ లలో ఇసుక కానీ మట్టి కానీ రవాణా చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి రాజా గౌడ్, బి ఎస్ లత, కలెక్టరేట్ ఏ.వో హకీమ్, సంబంధిత అధికారులు, జీపివోలు, తదితరులు పాల్గొన్నారు.

# వంతెన వెతలు...

**(మొదటి పేజీ తరువాయి)**

రాకపోవడంతో మండల ప్రజలు ప్రయాణం చేయడానికి తీవ్ర అవస్థల పాలవుతున్నారు. పదుల సంఖ్యలో గ్రామాలకు రాకపోకలు నిలిచిపో యాయి. దీంతో కిలోమీటర్ల మేర తిరిగి గమ్యం చేరే పరిస్థితి నెలకొంది. పనులలో నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ ను తొలగించి, కొత్త కాంట్రాక్టర్ కు పనులు అప్పగించి వంతెన నిర్మాణాన్ని పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని మండల ప్రజలు కోరుతున్నారు.



**వంతెనను అందుబాటులోకి తీసుకురావాలి.**

మానేరు వాగుపై వంతెన పనులు పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలి. తాత్కాలిక రోడ్డు కొట్టుకుపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.దింతో బస్సులు రాక తీవ్ర ఇబ్బదులు ఎదుర్కోవాల్సి వస్తోంది. పనుల పూర్తిపై ప్రభుత్వం దృష్టి సారించాలి.

**- పార్థసారధి శర్మ, గంభీరావుపేట**

# ఐదు ఉద్యోగాలు సాధించిన కిషోర్ కు గ్రామస్తుల ఆత్మీయ సన్మానం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన హుజురాబాద్ మండలం కనుకుల గిద్ద గ్రామానికి చెందిన మొగిలిచర్ల కిషోర్ ను కనుకుల గిద్దె డెవలప్ మెంట్ ఫోరం ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘనంగా ఆత్మీయ సన్మానం జరిపారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ... ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి గ్రామానికి కిషోర్ వన్నెతెచ్చాడని, గ్రామీణ ప్రాంత యువకులు సైతం తమ ప్రతిభను చాటుతారని కిషోర్ నిరూపించాడని, తనను చూసి మరింత మంది స్ఫూర్తి పొంది ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని కోరారు. సన్మాన గ్రహీత కిషోర్ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబం నుండి తాను వచ్చానని, కష్టపడి చదివి ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లి ఐదు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించానని అన్నారు. గ్రామం నుండి ఎవరైనా ఉద్యోగాల కోసం చదువుకోవడానికి వస్తే వారికి ఉద్యోగం వచ్చే వరకు తన వంతు సహాయ, సహకారాలు అందించి వారికి తోడ్పడుతానని అన్నారు. ఈ సందర్భంగా కిషోర్ కు ఆయన కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కనుకులగిద్ద డెవలప్ మెంట్ ఫోరం అధ్యక్షులు, న్యాయవాది గోపు సమ్మిరెడ్డి, గోపు రవీందర్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ రెడ్డి, గోపు సుదర్శన్ రెడ్డి, భైరవేణి రవి, డాక్టర్ మోడెపు శ్రీకర్, తోకల లక్ష్మారెడ్డి, కొండం వెంకట్రాంరెడ్డి, కొల్లూరు కిరణ్, కుమారస్వామి, మొగిలిచర్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

గురువారం 23 అక్టోబర్ 2025



# సీఎంఆర్ లక్ష్యం గడువులోగా పూర్తి చేయాలి

## - రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సీఎంఆర్ లక్ష్యం గడువులోగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. 2024-25 ఖరీఫ్, రబీ సీజన్ సీఎంఆర్ లక్ష్యం పై రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 2024-25 ఖరీఫ్, రబీ సీజన్ లో 479922 టన్నుల ధాన్యం రైస్ మిల్లర్ దిగుమతి చేసుకున్నారన్నారు. దీనికిగాను 3,24, 801.263 టన్నుల బియ్యం ఇవ్వాల్సి ఉండగా 136711.466 టన్నుల బియ్యం ఎఫ్‌సిఐకి దిగుమతి చేశారని, ఇంకా 188089.799 టన్నుల బియ్యం దిగుమతి చేయాల్సి ఉందని తెలిపారు. జిల్లాలోని రైస్ మిల్లర్లందరూ వారికి కేటాయించిన ధాన్యాన్ని ఎఫ్ సీ ఐ కి సీఎంఆర్ అందజేయాలని ఆదేశించారు.



అనంతరం జిల్లాలోని మిల్లుల వారిగా ఇచ్చిన లక్ష్యం, వారు పూర్తి చేసిన ఉత్పత్తి వివరాలు వెల్లడించారు. ఇప్పటివరకు సీఎంఆర్ ఇవ్వడంలో వెనుకబడిన మిల్లులను గుర్తించి వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని, ఆయా మిల్లులను నిత్యం తనిఖీ చేయాలని అధికారులు ఆదేశించారు. సీఎంఆర్ ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించే రైస్ మిల్లులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైస్ మిల్లర్లు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని రైస్ మిల్ యజమానులందరూ సమన్వయంతో ప్రభుత్వం అందించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని వివరించారు. లారీల కాంట్రాక్టర్లు తాము ఇచ్చిన సంఖ్యకు అనుగుణంగా వాహనాలను కేంద్రాలకు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్, రైస్ మిల్లుల యజమానులు, డీటీలు తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

## - అమర పోలీసు వీరుల త్యాగాలు అందరికీ స్ఫూర్తిదాయకం - బోయినపల్లి ఎస్సై రమాకాంత్

## - అమరుల త్యాగఫలం వలనే మనం ఈరోజు స్వేచ్ఛ స్వతంత్రంగా జీవిస్తున్నాం - వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్

**సూర్య బోయినపల్లి**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా బోయినపల్లి పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. బోయినపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు ఓపెన్ హౌస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పోలీసు చట్టాల గురించి, సీసీ కెమెరాల వల్ల కలిగే ఉపయోగాల గురించి, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి సైబర్ నేరాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమాకాంత్ మాట్లాడుతూ పోలీస్





అమరవీరుల త్యాగాల గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించాలని రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని సైబర్ నేరాల వలలో పడకుండా తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. గంజాయి,డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి, డయల్ 100, సైబర్ నేరం జరగగానే 1930 టోల్ ఫ్రీ నెంబర్ల గురించి కూడా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ మల్లేష్, హెడ్ కానిస్టేబుల్ కనుకయ్య, శ్రీనివాస్ రావు, రిసెప్షన్ కానిస్టేబుల్, సైబర్ క్రైమ్ కానిస్టేబుల్ లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి, మెప్మా సెంటర్ లోనే ధాన్యాన్ని విక్రయించాలి

**- వెలుముల స్వరూప రెడ్డి**

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల మున్సిపల్ విలీన గ్రామాలలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి ప్రారంభించారు. సిరిసిల్ల మున్సిపల్ విలీన గ్రామాలైన ముష్టిపల్లి, చంద్రంపేటలో మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా ఏర్పాటు చేసిన రెండు ఐకెపి సెంటర్లను సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప తిరుపతిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సరూప రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారుల పాలు చేసి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి, మెప్మా సెంటర్‌లోనే ధాన్యాన్ని విక్రయించి సరైన మద్దతు ధర పొందాలని కోరారు. చంద్రంపేట ముష్టిపల్లి గ్రామ రైతులు పండించిన పంటను ప్రధాన రోడ్డుపై పోసి ఆరబెట్టుకోవడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి ప్రత్యేకంగా ధాన్యాన్ని ఆరబెట్టుకోవడానికి 5 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. రానున్న రోజుల్లో ఇట్టి స్థలాన్ని మరింత అభివృద్ధి పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదర్ బాషా, మేనేజర్ అలీ, ఐకెపి మేనేజర్ ప్రసాద్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, మాజీ కౌన్సిలర్ బలగం నాగరాజు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## చందుర్తి పోలీస్ స్టేషన్లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**సూర్య చందుర్తి**



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా చందుర్తి పోలీస్ స్టేషన్లో బుధవారం సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ ఆవరణను చూపిస్తూ పోలీసుల విధులు సిబ్బంది పనితీరు ఫిర్యాదు కేసుల నమోదు తదితర విషయాలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగ సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎంతోమంది పోలీసుల ప్రాణ త్యాగాల వల్లే ఈరోజు మనం ఎంతో ప్రశాంత జీవనం గడుపుతున్నామని అన్నారు. సమాజంలో పోలీసుల పాత్ర వెలకట్ట లేనిదని శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు పోలీసులకు సహకరించాలని కోరారు. విద్యార్థులు కష్టపడి చదువుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ తల్లిదండ్రుల పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలనివిద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పోషకాహారం పక్కాగా అందించాలి

- గర్భిణీలు బాలింతలు పిల్లలకు
- నాణ్యతతో కూడిన ఆహారం అందించాలి
- జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం


**సూర్య బోయినపల్లి**



మండలంలోని కొదురుపాక సెక్టార్ లోని వెంకటరావుపల్లి అంగన్వాడీ కేంద్రం ఆకస్మికంగా పిడి లక్ష్మీరాజం పరిశీలించారు. ఈ సందర్భంగా పిల్లల యొక్క పూర్వ ప్రాథమిక విద్య స్థాయిలను పరిశీలించారు. అలాగే గర్భిణీలకు బాలింతలకు ఇస్తున్న ఆహార పదార్థాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఆహార పదార్థాలను సరైన మోతాదులో మంచి నాణ్యతతో కూడినవి వడ్డించాలని సూచించారు. అలాగే గర్భిణీలు బాలింతలు పిల్లలకు ప్రతిరోజు పాలు గుడ్లు, పప్పు ఆకుకూరలతో కూడిన ఆహారం అందించాలని సూచించారు.

## మండల కేంద్రం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్ర అభివృద్ధికి సహకరించాలని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాసుకు బుధవారం రోజున మండల కేంద్రానికి చెందిన నాయకులు రైతులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. మండల కేంద్రంలోని రైతులు వడ్లు ఆరబోయడానికి ప్రభుత్వ భూమి నుండి 20 ఎకరాల స్థలం కేటాయించాలని చందుర్తి మండల కేంద్రంలో ఎక్కువ మోతాదులో రైతులు వరి పంట పండించారు కావున ధాన్య కొనుగోలును స్థానిక సింగిల్ విండో ఆధ్వర్యంలో అలాగే ఐకెపి ఆధ్వర్యంలో రెండింటి ద్వారా కొనుగోలు జరిగేలా ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని అలాగే చందుర్తి మోత్కురావుపేట రోడ్డును వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి మాజీ ఎంపీపీలు చిలుక పెంటయ్య, తిప్పని శ్రీనివాస్, నాయకులు సుద్దాల నరసయ్య, రైతు సంక్షేమ సంఘము గ్రామ అధ్యక్షులు మర్రి రాజు, బత్తుల వసంతరావు, లక్కర్స్ రాజేశం, మర్రి చిన్న రాములు, మరి మల్లేశం, మరి రెడ్డి, నేరెళ్ల దేవయ్య, బత్తుల శీను, బత్తుల వంశీ, మోత్కుపల్లి దేవయ్య, మోత్కు తిరుపతి, మండల గ్రామ రైతు సంక్షేమ సంఘం సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 108 అంబులెన్స్ వాహనాల తనిఖీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 108 అంబులెన్స్ వాహనాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్దన్ సిరిసిల్ల జిల్లా మేనేజర్ అరుణ్ కుమార్‌తో కలిసి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలో బాగంగా అంబులెన్స్ లోని ఆక్సిజన్ నిల్వలను, వెంటిలేటర్,మానిటర్,అంబు బ్యాగ్,సక్షన్ ఆపరేటర్,పల్స్ ఆక్సీమీటర్,గ్లూకోమీటర్,ఇంక్ బేటర్ల పనితీరును,అత్యవసర సమయంలో క్షతగాత్రునికి అందించే మందుల ఎక్స్పైరీ తేదీలను, వాహనంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ అత్యవసర సమాచారం అందుకున్న వెంటనే అతి తొందరగా సంఘటనా స్థలానికి చేరుకొని ప్రథమ చికిత్స నిర్వహిస్తూ సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలని,రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు 24 గంటలపాటు సిద్ధంగా ఉండాలని కోరారు. గోల్డెన్ అవర్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి సూచనలు సలహాలతో పాటు,ట్రాఫిక్ రూల్స్‌పై సూచనలు చేశారు. వాహనంలో సాంకేతిక సమస్యలు, మరమ్మత్తులు వచ్చినప్పుడు జిల్లా మేనేజర్‌కు సమాచారం అందించి మరమ్మత్తులు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 108 సిబ్బంది పెద్ది శ్రీనివాస్,బుర్ర స్వాతి,సునావత్ మదన్,బత్తుల రాజు,మొగిలి సుధాకర్, పొలబోయిన గణేష్,మినుప స్వామి,పోచంపల్లి పరశురాములు పాల్గొన్నారు.

### ధాన్యం తడవకుండా

# సెంటర్ నిర్వాహకులు, రైతులు జాగ్రత్త తీసుకోవాలి

### - పాక్స్ ధాన్యం సేకరణలో ఖర్చు తగ్గించుకోవాలి - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

మార్కెట్ యార్డ్‌లో ధాన్యం తడవకుండా సెంటర్ నిర్వాహకులు,రైతులు జాగ్రత్తలు చేపట్టాలనీ, పాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం సేకరణ లో ఖర్చు తగ్గించుకోవాలనీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. దొడ్డు వడ్ల కొనుగోలు విషయంలో ఎఫ్ఇ సి ఐ ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలని కేంద్రం రాష్ట్రానికి మద్దతు ఇవ్వాలని అన్నారు.రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనీ రైతులకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించే విధంగా చర్యలు చేపట్టిందని,రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలని అన్నారు. బుధవారం చలిగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. మార్కెట్ యార్డ్ లో ధాన్యం తడవకుండా సెంటర్



నిర్వాహకులు, రైతులు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. వడ్లకు 2389 మద్దతు ధర ఉంది, సన్నాలకు 500 బోనస్ అదనం అని ఆయన వెల్లడించారు. ధరూర్ చల్గల్ బైపాస్ రోడ్డులో అంతర్గం అంబారీ పెట్ వద్ద అండర్ పాస్ బ్రిడ్జి కోసం వినతి పత్రాన్ని సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది.త్వరలో పనులు ప్రారంభం కానున్నాయనీ ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందనీ,మార్కెట్‌లో ట్రేడర్‌లకు పూర్తి స్థాయిలో షాప్‌లను ఏర్పాటు చేయటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బీఎస్ లత, మార్కెటింగ్ డిఈ ప్రకాశ్, సివిల్ సప్లై డిఈ జితేందర్, ఎం ఆర్ ఓ వరంధన్, ఎఎంసి సెక్రటరీ శ్రీనివాస్ రావు, పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి,మాజీ ఎఎంసి ఛైర్మెన్‌లు దామోదర్ రావు, నక్కల రవీందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీలు పెండెం రాములు,ముస్కు ఎల్లా రెడ్డి,మహేష్ నాయకులు గడ్డం నారాయణ రెడ్డి, పాక్స్ చైర్మన్ సందీప్ రావు,బాల ముకుందం, సుధాకర్ రావు, చిక్కుల భూమయ్యా మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు రైతులు, గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

### - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

రైతుల సంక్షేమం కోసం,రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటును రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ వ్యవసాయ మార్కెట్ లో తెలంగాణ రాష్ట్ర మార్క్ ఫెడ్ వారి ఆద్వర్యం లో మొక్క జొన్న కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొక్క జొన్న రైతులకు మద్దతు



ధర కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు చేపట్టడం జరుగుతున్నదని ఆయన అన్నారు. మొక్క జొన్నకు మద్దతు ధర 2400 ఇవ్వడం జరుగుతుందని, ఇట్టి అవకాసాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి,కమిషనర్ మనోహర్, ఎంపీడీవో చిరంజీవి, ఎంపీఓ సుష్మ,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు,నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు,పడిగేల రవీందర్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి, మార్కెట్ కమిటీ సెక్రటరీ,రాయికల్ పట్టణ, మండల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# డాడిస్ రోడ్ స్టిక్కర్ ఆవిష్కరించిన బీర్పూర్ ఎస్ఐ రాజు

**సూర్య బీర్పూర్**

జగిత్యాల జిల్లాలో నూతనంగా ప్రారంభించిన డాడిస్ రోడ్ వెహికల్ సేఫ్టీ క్యూ ఆర్ డేక్కల్ స్టిక్కర్‌ను బీర్‌పూర్ మండల పోలీస్ స్టేషన్‌లో ఏస్ఐ రాజు చేతులమీదుగా ఆవిష్కరించారు. డాడీస్ రోడ్ సేల్స్ మేనేజర్లు ఆడెపు వెంకటేష్, కందుకూరి స్వామిలు డాడిస్ రోడు వెహికల్ సేఫ్టీ క్యూఆర్ డెక్కల్ స్టిక్కర్ గురించి వివరిస్తూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి ప్రమాదలు జరిగిన అత్యవసర సమయంలో వెహికల్ సేఫ్టీ క్యూ ఆర్ డేక్కల్ స్టిక్కర్ రక్షణ కవచంలా పని చేస్తుందని తెలిపారు.వాహనాలకు "డాడీస్ రోడ్ యాప్" క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల



8 రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రమాద సందేశం,రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రములు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, టోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు.అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే "డాడీస్ రోడ్ యాప్" ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ప్రమాదాలు జరిగిన సందర్భాల్లో ప్రాణాపాయ స్థితి నుంచి మనల్ని మనం కాపాడుకునేందుకు డాడీస్ రోడ్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ ఎంతో ఉపయోగపడుతుందని ఈ యాప్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోనీ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వెహికల్‌పై అంటించుకోవడం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే చుట్టుప్రక్కల వారు మన బంధువులకు సమాచారం తెలియజేయడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ ఎగ్జిక్యూటివ్స్ సామల వెంకటేష్, పాసుల గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాల మేళవింపు "దండారి"వేడుక

### - దండారి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య,రాయికల్**

సంస్కృతి సంప్రదాయాల మేళవింపు ఆదివాసుల "దండారి"వేడుక అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ మండలం బోర్నపల్లి చిలక గూడెం లో దీపావళి పండుగ సందర్భంగా దండారి వేడుకల్లో ఆయన పాల్గొని గుస్సాడి నృత్య ప్రదర్శన తిలకించి,జంగుబాయి దేవతను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలు భాషా, ధర్మాన్ని మనమే రక్షించుకోవాలనీ,ప్రకృతిని కాపాడి,సంస్కృతి సంప్రదాయాలు భావితరాలకు అందించేలా ప్రతి దీపావళికి ఆదివాసీలు దండారి వేడుకలు జరుపుకోవడం శుభ



పరిణామం అన్నారు.ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, ఎంపీడీవో చిరంజీవి, తహసిల్దార్ నాగార్జున, ఎంపీఓ సుష్మ,మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు,పాదం లత రాజు, కవిత శ్రీనివాస్,సత్యం,ముకీద్,శ్రీనివాస్ గౌడ్,గోపి,ఏ.ఈ.ప్రసాద్, రాయికల్ పట్టణ, మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు వేముల తన్వి ఎంపిక

### - మోడల్ స్కూల్‌లో విద్యార్థినికి ఘన సన్మానం

**సూర్య, రాయికల్**



ఈ నెల 16న సంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 బాలికల కబడ్డీ పోటీల్లో జగిత్యాల జిల్లా, రాయికల్ మండలం, ఇటిక్యాల మోడల్ స్కూల్ విద్యార్థిని వేముల తన్వి అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది.ఆమె జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై తెలంగాణ రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించనుందనీ వ్యాయామ ఉపాధ్యాయుడు వి. కిషోర్ కుమార్ తెలిపారు.కాగా విద్యార్థిని వేముల తన్విని, వ్యాయామ ఉపాధ్యాయుని, ప్రిన్సిపాల్ కొల్లూరి సంతోష్ కుమార్‌ని గ్రామ పెద్దలు, ఉపాధ్యాయుల బృందం అభినందించి సన్మానం చేశారు.వేముల తన్వి విజయంతో పాఠశాల యాజమాన్యం, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## గాలి కుంట నివారణ టీకాలు

**సూర్య ఎండపల్లి/ వెల్గటూర్**



వెల్గటూర్ మండలంలోని పాషిగామ గ్రామంలో బుధవారం పశు వైద్యులు డాక్టర్ పి శ్రీ ప్రియ ఆధ్వర్యంలో ఆవులు ఎడ్లు గేదెలకు ఉచితంగా గాలి కుంటు నివారణ టీకాలను వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బరుపట్టి ఐలయ్య, గోపతి జనార్ధన్, రామయ్య, వెంకటి, మల్లేష్, మహేందర్, సత్తయ్య, తిరుపతి, పశు వైద్య సిబ్బంది, ఏ నాగరాజు, విఏ, కే నారాయణ ఓఎస్, రామ్ కుమార్, చంద్రయ్య ఓఎస్, అంజి ఎస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు జంగం విజయ్ పుట్టినరోజు వేడుకలు

**సూర్య మెట్‌పల్లి**



టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షులు జంగం విజయ్ పుట్టిన రోజు వేడుకలు బుదవారం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బూరం సంజీవ్ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపాధ్యక్షులు అఫ్రోజ్, జాయింట్ సెక్రెటరీ పింజరి శివ, కార్యవర్గ సభ్యులు పొనగని మహేందర్,మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, సభ్యులు ఏశమేని గణేష్ తెలుకంటి గంగాధర్ పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల వారోత్సవాలు


**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం పోలీస్ అమరవీరుల మాసోత్సవాల్లో భాగంగా బుధవారం రోజున జగిత్యాల్ ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ నందు ఎస్సై అనిల్ ఇబ్రహీంపట్నం మోడల్ స్కూల్ విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించి పోలీస్ స్టేషన్‌లో రోజు వారీగా నిర్వహించే విధుల గురించి, పోలీస్ స్టేషన్ రికార్డ్స్ గురించి విద్యార్థులకు వివరించారు.

## పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త అనుమల్ల మల్లేశ్వర్ అనారోగ్యంతో మృతి చెందగా,వారి కుటుంబ సభ్యులను మాజీమంత్రి టి. జీవన్ రెడ్డి బుధవారం పరామర్శించారు.మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి,మృతి పట్ల వివరాలు అడిగి తెలుసుకుని ఓదార్చారు.వీరి వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నాయకులు బాపురపు నర్సయ్య,కొయ్యేడి మహిపాల్, వాసం దిలీప్,దాసరి గంగాధర్,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్, షంషీర్, మున్ను, గోపాల్,నరేష్,రాకేష్ నాయక్,ఆనందం,సాయి,కట్ల నర్సయ్య,మంద రమేష్, ఇంతియాజ్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
గురువారం 23 అక్టోబర్ 2025


# ఎస్.జి.ఎఫ్ క్రికెట్ పోటీలకు అనూహ్య స్పందన

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ క్రికెట్ పోటీలకు అనూహ్య స్పందన లభించిందని జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ తెలిపారు.స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్‌జిఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం పెద్దపల్లి జిల్లా స్థాయి 17 సంవత్సరాల బాల బాలికల క్రికెట్ పోటీలు రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జేఎన్టీయూ కళాశాల క్రీడా మైదానంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. పెద్దపల్లి జిల్లా ఎస్‌జిఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పోటీలకు అనూహ్య స్పందన లభించిందని జిల్లాలోని వివిధ



పాఠశాలల సుమారు 250 మంది విద్యార్థి, విద్యార్థినీలు పాల్గొన్నారని, క్రికెట్ ప్రపంచంలో అత్యంత జనాదరణ పొందిన క్రీడా అని, దీనిలో రాణించాలంటే క్రీడాకారులు అత్యంత నైపుణ్యాలను ప్రదర్శించాలని, తీవ్రమైన పోటీ ఉంటుందని, వాటన్నిటిని తట్టుకొని క్రీడల్లో ఎంపిక కావడం గర్వకారణం అని, ఆవిధంగా క్రీడాకారులు నిరంతర కృషి చేసి పట్టుదలతో రాణించి జిల్లాకు రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహించే 17 సంవత్సరాల బాల బాలికల క్రికెట్ పోటీలలో ఉమ్మడి జిల్లాలో పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానాన్ని సాధిస్తుందని అదే స్థాయిలో క్రీడాకారులు రాణించి రాష్ట్ర జట్టుకు ఎంపిక కావాలని ఆశ భవాని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ మాధురి, మాధవి,సోమశేఖర్, జావీద్, నక్క శ్రీనివాస్, రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ సురేష్, కాజాబి, వెంకటేష్, స్రవంతి, నర్మద, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన క్రీసెంట్ విద్యార్థులు

**- అభినందించిన ఎస్సై వెంకటేష్ - పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా సందర్శన**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్బంగా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ను క్రిసెంట్ విద్యార్థులు బుధవారం సందర్శించగా విద్యార్థులను ఎస్ఐ వెంకటేష్ అభినందించారు. పోలీసుల అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని వారి యొక్క త్యాగాల జ్ఞాపకంగా వారం రోజులపాటు పోలీస్ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా శ్రీరాంపుర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకటేష్ మండలంలోని అన్ని స్కూళ్లలో చదివే విద్యార్థులకు పోలీసుల యొక్క విధి నిర్వహణ పట్ల అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం శ్రీరాంపూర్



క్రిసెంట్ ఉన్నత పాఠశాలను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ నేరాలు ఘోరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సమాజంలో అప్రమత్తంగా నడుచుకోవాలని మంచి క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. అంతేకాకుండా పోలీసులు వారియొక్క విధి నిర్వహణ లు ఎలా నిర్వహిస్తారో రక్షణ వ్యవస్థ పనితీరు గురించి పిల్లలకు వివరించారు. వారి వద్ద ఉన్న ఆయుధాలు ఎలా ఉపయోగించాలో అవి ఎలా పని చేస్తాయో తెలిపారు. బాధితులు పోలీస్ స్టేషన్ కు వస్తే దరఖాస్తు ఎలా చేయాలో తెలియజేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానాన్ని వివరించడంతోపాటు చెరసాలలో బంధించే విధానం పట్ల అవగాహనను కల్పించారు.దీనితో పాటు పోలీసు వాహనాల పనితీరును వివరించారు. విద్యార్థుల సందేహాలు కూడా నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఎంతో ఆనందించారు. ఈ అవకాశాన్ని కల్పించిన కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్, సిబ్బందికి క్రిసెంట్ హై స్కూల్స్ మానేజ్మెంట్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# విద్యుత్ అధికారులను నిలదీసిన గ్రామస్తులు

**- నాయకులపై మండిపాటు...**

**సూర్య ముత్తారం**

విద్యుత్ అధికారులను నిలదీసిన గ్రామస్తులు. ముత్తారం మండల కేంద్రంలోని కాసర్ల గడ్డరాపల్లి కిషన్ ఇంటి వద్ద ఉన్న ట్రాన్స్ఫార్మర్ మంగళవారం సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో కాలిపోయినది. బుధవారం సాయంత్రం ఐదు గంటల వరకు దాదాపు 24 గంటలు దాటినా కూడా కరెంటు రాలేదు. విసుగెత్తిన గ్రామస్తులు వేరే లైన్ కలపొచ్చు కదా ఇంత నిర్లక్ష్యం ఏమిటని విద్యుత్ అధికారులను నిలదీశారు. పూర్వంలో కాసర్ల గడ్డ మొత్తానికి ఈ ట్రాన్స్ఫార్మర్ కరెంట్ సరఫరా చేసేదని, ఇప్పుడు





అనేకంగా ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసిన సమయానికి విద్యుత్ సరఫరా అందించలేకపోతున్నరని, అధికారులపై మండిపడ్డారు. పండుగని సాగు చెప్పే అధికారులను మీరు లీవ్‌లో ఉన్నారా పనిచేస్తున్నారా చెప్పాలని నిలదీశారు.

**- నాయకులపై మండిపాటు...**

ముత్తారం గ్రామపంచాయతీ సమస్యలు పట్టించుకునే నాయకులే లేరా కండువలేసుకుని రోడ్లమీద తిరుగుడే గాని గ్రామ ప్రజల సమస్యలు పట్టించుకోరా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఎలక్షన్స్ వస్తే ఓటు కావాలని వచ్చే నాయకులు విద్యుత్ అంతరాయానికి 24 గంటలు గడిచిన ఏ ఒక్క పార్టీ నాయకుడు కూడా స్పందించ లేదని, మళ్లీ ఏ ముఖం పెట్టుకొని ఓటు అడగడానికి వస్తారని సోషల్ మీడియాలో గ్రామస్తులు చర్చిస్తున్నారు.

# ఆకట్టుకున్న దీపావళి బొమ్మల కొలువు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని ఎస్టీ2-228 సెంటినరీకాలనీలో ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు పలువురిని ఆకట్టుకుంది. జోన్-1లో సోమవారం జీ.కె. రాజు ఇంట్లో బొమ్మల కొలువు ఏర్పాటు చేయగా మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. దీప పూజలు నిర్వహించి సనాతన సంప్రదాయాలు ఉట్టిపడేలా బొమ్మల కొలువును ఏర్పాటు చేశారు. మహిళలు అందరూ ఒక దగ్గర చేరి పూజలు నిర్వహించారు. దీపావళి వేళ బొమ్మల కొలువు ఎంతో శుభప్రదం అని భావించారు.



## నేటితో మద్యం దరఖాస్తుల స్వీకరణ గడువు ముగింపు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



నూతన మద్యం విధానం (2025 బి 27)లో దుకాణాల కోసం దరఖాస్తుల గడువు గురువారంతో ముగియనున్నది. మద్యం దుకాణాల కోసం దరఖాస్తులను గత నెల 26 నుండి స్వీకరిస్తుండగా నేటి సాయంత్రం ఐదు గంటలకు దరఖాస్తు గడువు ముగియనున్నట్లు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని 74 మద్యం దుకాణాల కోసం బుధవారం వరకు 1394 దరఖాస్తు వచ్చినట్లు ఆయన తెలిపారు. గురువారంతో గడువు ముగుస్తుండడంతో చివరి రోజున భారీ స్థాయిలో దరఖాస్తులు వస్తాయని ఎక్సైజ్ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 27వ తేదీన డ్రా పద్ధతిలో మద్యం దుకాణదారుల ఎంపిక చేయనున్నట్లు మహిపాల్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని బంధంపల్లిలో గల స్వరూప గార్డెన్స్ లో 27వ తేదీ ఉదయం 11 గంటలకు డ్రా తీయనున్నట్లు తెలిపారు.

## పెద్దపల్లి పోలీస్ స్టేషన్‌లో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపెల్లి పోలీస్ స్టేషన్ లో ఎస్సై లక్ష్మణ్ రావు, నరేష్‌లు పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా తుపాకుల్లో రకాలు, వినియోగం, సాంకేతిక పరిజ్ఞానం, ఆయుధాల పనితీరు, పోలీసుల పనితీరు, ఎదురయ్యే సవాళ్లు, శాంతి భద్రతల పరిరక్షణతో పాటు కేసుల దర్యాప్తులో పోలీసులు ఉపయోగించే ఆయుధాలు రక్షణ పరికరాల గురించి విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ ప్రదర్శనను వీక్షించిన విద్యార్థులు ఆధునాతన ఆయుధాల సమాచారాన్ని, ఆయుధాల పనితీరుపై ఉన్న సందేహాలను పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అరుదైన అనుభవాన్ని సొంతం చేసుకున్నట్లు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు రామస్వామి, గౌస్ పాషా, కానిస్టేబుల్ చంద్రశేఖర్, సతీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పకడ్బందీగా లింగ నిర్ధారణ చట్టం అమలు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వి. వాణిశ్రీ తెలిపారు. బుధవారం నిర్వహించిన పి.సి.పి.యన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంలో డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ జిల్లాలో రిజిస్టరై ఉన్న 32 స్కానింగ్ కేంద్రాలను ప్రతి నెల తనిఖీ చేస్తూ వివరాలను నమోదు చేసుకుంటున్నట్లు తెలిపారు. స్కానింగ్ కేంద్రాల రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని బుధవారం పరిశీలించి జిల్లా అప్రేపియేట్ కమిటీ అనుమతి కోసం సిఫార్సు చేసినట్లు వివరించారు.గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు తెలిస్తే వారి పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు జైలు శిక్షలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణులకు చేసే స్కానింగ్ వివరాలను ఫారం ఎఫ్ ద్వారా వివరాలను పొందుపరచాలని కమిటీ సభ్యులు రాజ గోపాల్ కోరారు. జిల్లా సమైక్య సంఘాల అధ్యక్షురాలు స్నేహ మాట్లాడుతూ లింగ వివక్షత పై గ్రూప్ సమావేశాలలో అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ సమావేశంలో పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రవీందర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి రాకేష్, డిపిఆర్ఓ జగన్, జిల్లా మాస్ మీడియా ఉపాధికారి ఎస్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు

**- ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలి**

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

సూర్య, కోనరావుపేట



రైతులు దళారులను నమ్మి మోసపోకూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.కోనరావుపేట మండలం కనగర్తి, వట్టిమల్ల గ్రామాల్లో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్‌తో కలిసి ఆయన బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ...ఈ ఖరీఫ్ సీజన్ లో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్ణయించామని, జిల్లా వ్యాప్తంగా 240 కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2389, సాధారణ రకానికి రూ.2369 మద్దతు ధరతో పాటు సన్న రకానికి రూ.500 అదనపు బోనస్ అందిస్తామని చెప్పారు. రైతులు అధికారుల సూచనల మేరకు తేమ 17% లోపే ఉంచి ధాన్యం తరలించాలని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రభుత్వం రూ.20 వేల కోట్ల రుణమాఫీ అమలు చేసిందని, కొత్త రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తోందని వివరించారు. రాజన్న ఆలయ అభివృద్ధికి అందరి సూచనలతో ముందుకు వెళ్తున్నామని, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, ఫ్యాక్స్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, పౌర సరఫరాల అధికారి చంద్రప్రకాష్ మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా,ప్యాక్స్ వైస్ చైర్మన్ భూంరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు రమేష్ రెడ్డి, రంగా రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు వెంగలి వెంకన్న, నాగ భూషణం, ప్రభాకర్ రెడ్డి,అజీమ్ పాషా, నాగ రాజు, రాజు, మల్లారెడ్డి, నాయకులు పల్లె రవీందర్ రెడ్డి, కర్రోళ్ళ భాస్కర్, పాకాల వినయ్ గౌడ్,భాస్కర్ రావు, కళ్యాణ్, ప్రభాకర్, శోభన్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బేతిగల్ నుండి కరీంనగర్‌కు నూతన బస్ సర్వీస్‌ను ప్రారంభించిన ప్రణవ్

సూర్య, వీణవంక



నూతన బస్ సర్వీసును ప్రారంభించడంతో ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న కళ నేడు నెరవేరిందని హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ అన్నారు. బుధవారం వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో కరీంనగర్ టూ జమ్మికుంట వయా బేతిగల్ ద్వారా వెళ్ళే నూతన బస్ సర్వీసును ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టే పార్టీ అని, పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఒక్కదాని తర్వాత దశల వారీగా నిధులు కేటాయించి అభివృద్ధికి చేస్తానని అన్నారు. ప్రభుత్వం త్వరలో అర్హులైన పేదలందరికి సంక్షేమ పథకాలు అందిస్తుందని, అంతే కాకుండా గ్రామాభివృద్ధికి తన వంతుగా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఇతర పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు ఒక రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. వారి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు.

**- సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ...**

వీణవంక మండలంలోని బేతిగల్‌లో 4, వల్భాపూర్‌లో 3 సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గంగాడి తిరుపతి రెడ్డి, ఎండి. సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, సునీల్, సతీష్ గౌడ్, చొక్కా రావు, ఎల్లారెడ్డి, అనిల్, రంగయ్య, జీడి దేవేందర్, సతీష్ యాదవ్, పత్తి సమ్మిరెడ్డి, శ్రీపాల్ రెడ్డి,జగన్ రెడ్డి, చేపూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## రేపే యువ చైతన్య సదస్సు

సూర్య, కరీంనగర్



ఈ నెల 24వ తేదీ శుక్రవారం ఉదయం 10గంటలకు జరిగే యువ చైతన్య సదస్సు యువతి, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని చైతన్య సదస్సును సద్వినియోగం చేసుకోవాలి అని పిలుపునిచ్చారు మహాదేవ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉరుమల్ల విశ్వం. బుధవారం నాడు కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున యువ చైతన్య సదస్సును నగరంలోని గోదాంగడ్డ ఎస్.బి.ఎస్. ఫంక్షన్ హాల్ లో యువతను చైతన్యం చేసే దిశగా చైతన్య సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సుకు తెలంగాణ రాష్ట్రంలోనే పేరుగాంచిన మోటివేషన్ స్పీకర్లు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, కెరియర్ గైడెన్స్ గురువులు, విద్యా వేత్తలు, డాక్టర్లు, న్యాయవాదులు, పార్టీ లకు అతీతంగా నాయకులు పాల్గొంటారని తెలిపారు. విద్యా, వైద్యం, ఉపాధి, కల్పనలో భాగంగా మహదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ఈ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. భోజన వసతి కల్పించి నట్లు తెలిపారుఈ సమావేశంలో మహదేవ ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడితో పాటు సభ్యులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మొక్కలు నాటిన బైరీ సాయి రెడ్డి

సూర్య, బోయినపల్లి



పుట్టినరోజు సందర్భంగా శ్రీ దత్త సాయి ఆలయంలో ఆశీర్వాదం తీసుకొని ఆలయ ఆవరణలో తన స్నేహితులతో కలిసి కొబ్బరి మొక్క నాటిన బైరీ సాయి రెడ్డి.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో శ్రీ దత్తసాయి ఆలయంలో పూజలు నిర్వహించి తదనంతరం ఆలయ ఆవరణలో కొబ్బరి మొక్క నాటిన బైరీ సాయి రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజు నా పుట్టిన రోజు సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా నా వంతుగా కొబ్బరి మొక్క నాటడం జరిగింది. భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని అలానే వాటిని పరీక్షించాలని కోరుతున్నాను. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కట్ట జగదీష్, ఎండి ఆస్లామ్ హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదలపై అవగాహన కార్యక్రమం

సూర్య జగిత్యాల అర్బన్



విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ వారోత్సవాల భాగంగా విద్యుత్ ప్రమాదాలపై అవగాహన విద్యుత్ పట్టణ బాట కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం విద్యుత్ వారోత్సవాల సందర్భంగా విద్యుత్ పట్టణ బాట కార్యక్రమంలో భాగంగా జగిత్యాల లోని తహసిల్ చౌరస్తా వద్ద విద్యుత్ వినియోదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా ఇనుప వైర్ల పై బట్టలు గాని ఇతరత్రా ఆరబెట్టుకోకూడదని అలా చేయడంవల్ల విద్యుత్ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అందుకాను ప్లాస్టిక్ తో కూడిన వైర్లను ఏర్పాటు చేసుకొని బట్టలు గాని ఆరబెట్టుకోవాలని కోరారు. విద్యుత్ ప్రమాదాలు గానీ ఇతరత్రా ప్రమాదంలో జరిగిన వెంటనే విద్యుత్ అధికారులకు, లైన్మెన్ లకు సమాచారం ఇవ్వాలని కోరారు. విద్యుత్ అధికారులు 24/7 అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏ డీ ఈ జవహర్ లాల్, నాయక్ రాంజీ, ఏఈ. సతీష్, అనూష, ప్రకాష్. ఉదయ్, శ్రీనివాస్, ప్రసాద్. మాజీ కౌన్సిలర్ రాజు, మాజీ అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ యం.డి. సెమియోద్దీన్, విద్యుత్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఖోఖో పోటీలలో హుజురాబాద్ జట్టు ద్వితీయ స్థానం

సూర్య, హుజురాబాద్



ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్.జి.ఎఫ్ అండర్-17 విభాగంలో బాలుర జట్టుకు జరిగిన జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో హుజురాబాద్ జట్టు ద్వితీయ స్థానం పొందిందని హుజురాబాద్ మండల ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్ తెలిపారు. కాగా ప్రథమ స్థానం మానకొండూర్ మండలం జట్టు పొందింది. ఈ పోటీలో అనంతరం ఈ జట్ల నుండి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేస్తారు.

## మండల అధ్యక్షునికి పరామర్శ

సూర్య, వీణవంక



వీణవంక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికాగా బుధవార వీణవంక మండల పరిధిలోని వల్భాపూర్ గ్రామంలో వారి నివాసంలో ఆయనను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ పరామర్శించారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ వెంట వీణవంక మండల స్థాయి నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, సాహెబ్ హుస్సేన్, కొమ్మిడి రాకేష్ రెడ్డి, డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, సునీల్, జీడి దేవేందర్, ఎల్లారెడ్డి, సతీష్ గౌడ్, సతీష్ యాదవ్, రాజేందర్ రెడ్డి గట్టయ్య ఉన్నారు.

## కోర్కల్ మానేరు వాగులో అక్రమ ఇసుక రవాణా

**- నాలుగు ట్రాక్టర్లు సీజ్ - నలుగురిపై కేసు నమోదు**

సూర్య, వీణవంక



వీణవంక మండ లంలోని కోర్కల్ మానేరు వాగు నుంచి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, సిబ్బంది పట్టుకున్నారు. టిఎస్ 02 యుడి 3614, టిఎస్ 02 యుసి 8749, టిఎస్ 02 యుడి 8216, టిఎస్ 02 యుఈ 1394 నెంబర్లు గల ఈ ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ యజమానులు అయిన కోర్కల్‌కు చెందిన అంబాల రాజ్‌కుమార్ తండ్రి రాజయ్య, పాశల సతీష్ తండ్రి రాజయ్య, ఎల్కపల్లి రాహుల్ తండ్రి ఓదెలు, బండ అరవింద్ తండ్రి వెంకటేశ్వర్లు లపై కేసు నమోదు చేసినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తెలియజేశారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

## వాగేశ్వరి ఇంజనీరింగ్ కాలేజీలో "Entrepreneurship" పై అవగాహన కార్యక్రమం

సూర్య, తిమ్మాపూర్



స్థానిక వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ (CITD), సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ (MSME) కరీంనగర్ చాప్టర్ ఆధ్వర్యంలో, MBA మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు "Entrepreneurship" (ఉద్యమశీలత) పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో ముందుకు వచ్చి, స్టార్టప్‌ల ద్వారా స్వయం ఉపాధిని సృష్టించుకోవాలి. ఈ తరహా అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో వ్యాపార దృక్పథాన్ని పెంపొందిస్తాయి" అని అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్ విద్యార్థులకు "Entrepreneurship" ప్రాధాన్యతపై విశదీకరించారు. స్టార్టప్‌లను ఎలా ప్రారంభించాలి, వాటిని విజయవంతమైన సంస్థలుగా ఎలా అభివృద్ధి చేయాలి అనే అంశాలపై పలు విజయవంతమైన ఉదాహరణలతో వివరించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి (జాయింట్ సెక్రటరీ), బి. రామ్మోహన్ రెడ్డి (EDC సెల్ కోఆర్డినేటర్), భరత్ (కో–కోఆర్డినేటర్), ఎంబీఏ విభాగాధిపతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి సి.ఐ.టి.డి. ఎక్స్టెన్షన్ సెంటర్ కరీంనగర్ మాస్టర్ ట్రైనర్ ఎస్. రామ్మోహన్ రెడ్డి ప్రధాన మార్గదర్శకత్వం వహించారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా ప్రారంభమైన

# SGF అండర్-17 జిల్లా స్థాయి చెస్ పోటీలు

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ ప్రాంగణంలో SGF అండర్-17 బాల, బాలికల కరీంనగర్ జిల్లా స్థాయి చెస్ ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ "చెస్ క్రీడ మేధస్సు పెంచే ఆట. ఈ క్రీడ ద్వారా ఓపిక, ఆలోచన శక్తి, వ్యూహం నేర్చుకోవచ్చు. ప్రపంచవ్యాప్తంగా ఈ క్రీడకు ఉన్న గౌరవం మన దేశానికి గర్వకారణం" అని అన్నారు. అలాగే ఆయన పేర్కొంటూ "ప్రతి విద్యార్థి క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకొని రాష్ట్ర, జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకోవాలి. క్రీడాకారుల ప్రోత్సాహానికి తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక క్రీడా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమైన నిర్ణయం" అని అన్నారు. ప్రారంభోత్సవంలో డా. నరేందర్ రెడ్డి క్రీడాకారులను పరిచయం చేసుకొని ట్రయల్ గేమ్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో SGF జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, PETల సంఘం మాజీ అధ్యక్షులు శ్రీనివాస్, జీనియస్ ఎస్ అకాడమీ నిర్వాహకులు కొంకటి అనుప్, వివిధ పాఠశాలల టీమ్ మేనేజర్లు, పరిశీలకులు, ఆర్బిటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 5 మంది క్రీడాకారులు రేపు జగిత్యాలలో జరగబోయే జోనల్ స్థాయి పోటీలకు అర్హత సాధించనున్నారు.



## సిసిఐకి పత్తిని అమ్మదలచిన రైతులు ముందుగా కిసాన్ కపాస్ యాప్ నందు తమ యొక్క వివరాలను చెక్ చేసుకోవాలి

**- ఏడిఏ సునీత**

**సూర్య, ఇల్లందకుంట**



అక్టోబర్ 22 నుండి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) వారు పత్తి కొనుగోలు చేయడానికి సన్నద్ధంగా ఉన్నారని, పత్తిని సిసిఐకి అమ్మదలచిన రైతులు ముందుగా కిసాన్ కపాస్ యాప్ నందు తమ యొక్క వివరాలను చెక్ చేసుకోవాలని ఏడిఏ సునీత రైతులకు తెలియజేశారు. ఇందుకుగాను కిసాన్ కపాస్ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ నుండి డౌన్లోడ్ చేసుకుని మీ యొక్క స్మార్ట్ ఫోన్లో ఇన్స్టాల్ చేసుకోవాలని, మీ యొక్క మొబైల్ నెంబర్ ఏదైతే రైతు భరోసా కొరకు వ్యవసాయ శాఖ వారికి గతంలో ఇచ్చి ఉన్నారో అట్టి మొబైల్ నెంబర్‌తో లాగిన్ అవ్వాలన్నారు. ఒకవేళ మీరు వ్యవసాయ శాఖ వారికి గతంలో ఇచ్చిన మొబైల్ నెంబర్ ఇప్పుడు పని చేయకపోయినా లేదా మొబైల్ నెంబర్ తప్పుగా పడి ఉన్నా, వారు ఖచ్చితంగా సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) లను సంప్రదించి కొత్త మొబైల్ నెంబర్‌ని అప్డేట్ చేసుకోవాలన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తిని అమ్మదలచినపుడు ముందుగా కిసాన్ కాపాస్ యాప్ నందు మీ యొక్క మొబైల్ నెంబర్తో లాగిన్ అయి ఏ తేదీన పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకు వెళతారో ఆ డేట్‌తో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. రైతు సోదరులు ఇట్టి విషయాన్ని గమనించి ప్రతి అమ్మకంలో ఎటువంటి ఇబ్బంది పడకుండా ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సూర్యనారాయణ, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల కలలను సహకారం చేసిన కూతురు

**- పేద కుటుంబంలో వైద్య కాంతులు - ఉచిత వైద్య విద్యలో సీటు సాధించిన యువతి**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడికి చెందిన యువతి. వివరాల్లోకి వెళితే చిగురుమామిడి గ్రామ వాస్తవ్యులు జెట్టి రాజేశం - స్వరూప దంపతుల కుమార్తె జెట్టి అనూష తన కృషి, పట్టుదల, క్రమశిక్షణతో చదివి 4212 స్టేట్ ర్యాంక్‌తో సిద్దిపేటలోని సురభి మెడికల్ కళాశాలలో ఫ్రీ ఎంబీబీఎస్ సీటు సాధించి డాక్టర్ కావాలని లక్ష్యంతో ఫ్రీ సీటు సాధించుకొని శభాష్ అనిపించుకుంటుంది. ఈ విశిష్ట విజయాన్ని సాధించిన అనూష తల్లిదండ్రులకు బంధువులు, గ్రామస్తులు అభినందనలు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రుల కలలను సాకారం చేస్తూ, గ్రామ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన జెట్టి అనూషను భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం అనేది దేనికి అడ్డు కాదని ఏదైనా సాధించాలి అని ధృడ సంకల్పం ఉంటే చాలు మన కలలను సాకారం చేసుకోవడానికి మన నమ్మకమే నిజమైన బలం అంటూ, ఈ పరిణామం అభినందనీయమని పేర్కొంటూ ఒక సామాన్య పేద కుటుంబం నుండి వైద్య విద్యను అభ్యసించి, భవిష్యత్తులో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి అందరి మన్ననలను పొందాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చెరుకు (దుబాయి) రాజయ్య, బొల్లి పరశురాములు మరియు చిగురుమామిడి గ్రామ అధ్యక్షులు దొంత కరుణాకర్, ముదిగిరి రాజు, బొల్లి సాయి కుమార్, బండారుపల్లి రాయమల్లు, మల్లం సతీష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జోనల్ బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో మొదటి స్థానం

**సూర్య కరీంనగర్**

ఇటీవల జగిత్యాల జిల్లా లక్ష్మీపూర్‌లో జరిగిన అండర్-14 బాలబాలికల జోనల్ స్థాయి బాస్కెట్‌బాల్ టోర్నమెంట్‌లో కరీంనగర్ జిల్లా బాలికల జట్టు అద్భుత ప్రతిభతో మొదటి స్థానం సాధించింది. ఈ పోటీలలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాల నుండి అనేక జట్లు పాల్గొనగా, కరీంనగర్ పట్టణంలోని అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ ఏడవ తరగతి విద్యార్థిని ఎం. విన్మయి వర్మ తన సమర్థమైన ఆటతీరుతో, చురుకైన క్రీడాస్ఫూర్తితో జట్టును విజయవంతం చేయడంలో ముఖ్య పాత్ర పోషించింది. ఈ గౌరవనీయ విజయంపై చైర్మన్ కొమరయ్య సౌగాని, మ్యానేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సౌగాని, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, టీచర్లు విద్యార్థినిని అభినందిస్తూ, ఆమె చూపిన కృషి, క్రమశిక్షణ, జట్టు భావన అద్విత పాఠశాల విలువలకు ప్రతీక అని అన్నారు. పాఠశాల P.E. టీచర్లు, సిబ్బంది సభ్యులు విన్మయి వర్మను అభినందిస్తూ, రాబోయే పోటీలలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అద్విత కుటుంబమంతా విన్మయి వర్మ విజయంపై గర్వం వ్యక్తం చేస్తూ, ఆమెకు భవిష్యత్తులో మరిన్ని ఘన విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపింది.



## పోలీస్ అమరవీరుల సంస్మరణ

**- వారోత్సవాలలో భాగంగా పోలీసులకు వ్యాసరచన పోటీలు**
**- పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలో బుధవారం నాడు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా కమీషనరేట్‌లోని పోలీసు అధికారులు, సిబ్బందికి రెండు కేటగిరీలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలు నందు జరిగిన ఈ పోటీలలో పోలీస్ కానిస్టేబుల్ నుండి ఏఎస్సై వరకు గల సిబ్బందికి "పనిప్రదేశంలో లింగ వివక్ష" అనే అంశంపై, ఎస్సై, ఆపై స్థాయి అధికారులకు "నేల స్థాయిలో పోలీసింగ్ బలోపేతం చేయడం" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. కమీషనరేట్‌కు చెందిన అన్ని పోలీసు స్టేషన్లు, విభాగాల నుండి మొత్తం 117 మంది పోలీసులు పోటీలో పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, హుజురాబాద్ రూరల్**



తుమ్మనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో బుధవారం హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి, మాందాడి పల్లి, సింగాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గౌరు సుగుణాకర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కోసం ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు విండో డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ సింగిల్ విండో చైర్మన్ తదితరులు ఉన్నారు.

## ఉపాధ్యాయుల ఔదార్యం

**- అనాధ విద్యార్థికి 10వేల ఆర్థిక సహాయం**

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం రాగంపేట ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న దీకొండ స్వాద్విన్ కుమార్ తండ్రి అశోక్ వారం క్రితం మృతి చెందగా తల్లి, నానమ్మ,తాతలు గతంలోనే చనిపోవడంతో స్వాద్విన్ కుమార్ అనాథగా మారాడు. కాగా సాద్విన్ చదువుతున్న రాగంపేట పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆ చిన్నారికి బాసటగా నిలిచారు. అందరు కలిసి 10000 పదివేల రూపాయలను విద్యార్థి బ్యాంక్ ఖాతాకు జమ చేసి ఖాతా బుక్ అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ ఎం. ఆర్. రవీందర్, ఉపాధ్యాయులు విజయలక్ష్మి,కే. సాయన్న,కనకయ్య, శశికళ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు గసికంటి సోనియా కుమార్,దీకొండ మారుతి పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ విద్యార్థి

**సూర్య కరీంనగర్**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్‌జిఎఫ్ అండర్-14 జిల్లా స్థాయి చెస్ పోటీలలో అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్ విద్యార్థి అక్కినపల్లి విస్తృత్ రామ్ (8వ తరగతి) ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి విద్యార్థిని అభినందించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "క్రీడల ద్వారా విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ప్రతి విద్యాసంస్థలో క్రీడా శిక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి" అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కబడ్డీ పోటీలలో హుజురాబాద్ జట్టు ద్వితీయ స్థానం

**సూర్య, హుజురాబాద్**



ఇటీవల జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్.జి.ఎఫ్ అండర్-17 విభాగంలో బాలుర జట్టుకు జరిగిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీలలో హుజురాబాద్ జట్టు ద్వితీయ స్థానం పొందిందని హుజురాబాద్ మండల ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి చిరుత శ్రీనివాస్ తెలిపారు. కాగా ప్రథమ స్థానం మానకొండూర్ మండలం జట్టు పొందింది. ఈ పోటీలో అనంతరం ఈ జట్ల నుండి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు క్రీడాకారులను ఎంపిక చేస్తారు.

# ప్రధాన రోడ్డుపైకి విస్తరించిన పిచ్చి చెట్లు..

**- పట్టించుకోని ఆర్అండ్ బి శాఖ అధికారులు.. - ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోరా?...**

**సూర్య రామడుగు**

అది కరీంనగర్ జిల్లా కేంద్రం నుండి రామడుగు మండలం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రం వరకు ముఖ్యమైన ప్రధాన రహదారి. ఈ రహదారి వెంట ప్రతినిత్యం వేలాదిమంది ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు పాఠశాలల బస్సులు ఆర్టీసీ బస్సులతోపాటు కార్లు ద్విచక్ర వాహనాలలో ప్రతినిత్యం వేలాదిమంది ఈ రహదారి పైనే ప్రయాణిస్తుంటారు. ఇటు జిల్లా కేంద్రం నుండి



రామడుగు జగిత్యాల జిల్లా పెగడపల్లి గొల్లపల్లి మండల కేంద్రాలకు వేలాది మంది ప్రయాణిస్తూ నిత్యం రద్దీగా ఉంటుంది. కాగా వర్షాకాలంలో రామడుగు మండలం షానగర్ గ్రామ పరిధి నుండి రామడుగు చిప్పకుర్తి రామచంద్రపూర్ గుండి గోపాల రావుపేట పెగడపల్లి మండలం నర్సంపేట మ్యాకవెంకయ్య పల్లి నామాపూర్ పెగడపల్లి మండల కేంద్రం వరకు ఉన్న ప్రధాన రహదారికి ఇరుపక్కల పిచ్చి చెట్లు మొలచి ప్రధాన రోడ్డుపైకి ఇరుపక్కల విస్తరించాయి. పిచ్చి చెట్లు అక్కడక్కడ రోడ్డుపక్కలకు పెట్టిన చెట్లు కొమ్మలు కూడా రోడ్డుపైకి విస్తరించి ఏపుగా పెరిగాయి. దీంతో రోడ్డుపై ప్రయాణించే వాహనాలు నడిపే ప్రయాణికులకు ఎదురుగా వస్తున్న వాహనాలు సరిగా కనిపించకపోవడంతో ప్రతినిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు చోటుచేసుకుని ప్రయాణికులు గాయాలపాలు అవుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం



ప్రతి ఏడాది వర్షాకాలంలో ప్రధాన రోడ్డుకు ఇరుపక్కల పెరిగిన పిచ్చి చెట్లను జంగిల్ కటింగ్ ద్వారా చదును చేయించాలి. ప్రతినిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్న ఆర్ అండ్ బి శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవపారించడం వెనుక మతలబు ఏంటని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. మరి ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు జంగిల్ కటింగ్ చేయించి ప్రమాదాలను నివారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

**- అదనపు ఎస్పీ చంద్రయ్య. - సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు ఓపెన్ హౌస్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పోలీసు అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు ఎస్పి చంద్రయ్య అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం(పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా బుధవారం సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటు పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వివిధ అంశాలపై విధ్యార్ధిని, విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది,



దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అందు కోసం స్టాల్స్ ను ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు విద్యార్థినీ విద్యార్థులకు ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానంతో ప్రజలకు దగ్గర అవుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసులు చేస్తున్న కృషి ,డే అండ్ నైట్ బీట్స్, పెట్రోలింగ్ వ్యవస్థల పనితీరుపై అవగాహన కల్పించారు. నేరస్తులను సులువుగా గుర్తించడం కోసం అభివృద్ధి చేసిన ఫేస్ రికగ్నిషన్ సిస్టం, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ వంటి నూతన సాంకేతికతల గురించి విద్యార్థులకు వివరించారు. నేరాలు జరగకుండా నివారించడంతో పాటు జరిగిన నేరాన్ని త్వరగా చేదించడంలో సి.సి కెమెరాలు ఏవిధంగా ఉపయోగపడతాయనే అంశాన్ని విషదీకరించారు. మహిళలు, విద్యార్థినుల రక్షణ కోసం ఏర్పాటైన షీ టీమ్, భరోసా సెంటర్ ల లక్ష్యాలు,పోలీస్ శాఖ ఉపయోగించే ఆయుధాలు,వాటి పనితీరు,బాంబ్ స్క్వాడ్స్ ,పోలీస్ జగిలాల పని తీరు పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల పట్ల ఏవిధంగా అప్రమత్తంగా వుండాలనే అంశాలను సమగ్రంగా వివరించారు. ఈకార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ కృష్ణ,ఆర్.ఐ యాదగిరి,ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్ యాదవ్, దిలీప్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మక్కల కు 2400 మద్దతు ధరను రైతులు ఉపయోగించుకోవాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**

మక్కల కు 2400 మద్దతు ధర ను రైతులు ఉపయోగించు కోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధాన్యం బీట్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక సామర్థ్యం గల గోదాంల నిర్మాణం జగిత్యాల లో నిర్మాణం జరిగి, జగిత్యాల చుట్టుపక్కల మార్కెట్ల అభివృద్ధి సాధ్యమైందన్నారు. యావర్ రోడ్డు 1000 మీటర్ల మేర విస్తరణ పనులు చేపట్టడం



జరిగిందనీ, యావర్ రోడ్డు విస్తరణ కోసం తన వంతుగా కృషి చేస్తానన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్ విషయం భూమిపూజకు కోరగానే ముఖ్యమంత్రి భూమిపూజ చేస్తానని హామీ ఇచ్చారనీ తెలిపారు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా మాదిరిగా మక్కలకు మద్దతుగా ప్రత్యేక పథకం ఉండాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించినా మక్కల సేకరణ రవాణా తదితర వ్యత్యాసం రాష్ట్రం పై భారం పడుతుందని, మార్క్ ఫెడ్కు 2000 కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వనికి నష్టం అని అన్నారు. ఇంటర్వెన్షన్ స్కీమ్ లో భాగంగా కేంద్రం రాష్ట్ర పంట సేకరణ నష్టం భరించాలని నిధులు మంజూరు చేయాలని ఎంపీ అరవింద్ చొరవ తీసుకోవాలని కోరారు.

# కరీంనగర్ జాగృతిలో మహిళల చేరిక

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, కరీంనగర్ జిల్లా బ్యూటీ అసోసియేషన్ అధ్యక్షురాలు రూపతో పాటు పలువురు మహిళలు జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారు జాగృతిలో చేరిన మహిళలకు జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు అక్కం శివరాణి కండువాలు కప్పి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జాగృతి ఆటో సంఘం నాయకుడు కోత్తురి రఘు, మహిళా నాయకులు విజయ, అనుష, కవిత, శ్రీమతి, జ్యోతి, అనిష, రమ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన, ప్రజలకు షార్ట్ ఫిల్మ్, ఫోటోగ్రఫీ పోటీలు

**- పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఐపీఎస్**

**06 సూర్య కరీంనగర్**



పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ప్రజలను భాగస్వామ్యం చేసేందుకుగాను మరిన్ని పోటీలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. విద్యార్థులకు ఆన్లైన్ వ్యాసరచన పోటీలు (అక్టోబర్ 22 నుండి అక్టోబర్ 28వ తేదీ వరకు) అన్ని రకాల విద్యార్థులందరికీ ఆన్లైన్ ద్వారా వ్యాసరచన పోటీలు నిర్వహించబడుతున్నాయి."డ్రగ్స్ నిర్వహణ: నివారణలో పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు" (Drugs Menance: Role of Police in prevention and how students can stay away from Drugs) అనే అంశంపై పోటీలు తెలుగు, ఉర్దూ, ఇంగ్లీష్ మూడు భాషల్లో నిర్వహించబడతాయి. విద్యార్థులు రాసిన వ్యాసాలను అక్టోబర్ 28వ తేదీ వరకు https://forms.gle/jaWLdt2yh NrMpe3eA ఆన్లైన్ లింక్లో అప్లోడ్ చేసుకోవచ్చు. ప్రతి భాష నుండి కమీషనరేట్ లెవెల్ టాప్ ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులు అందజ యబడును. అదే విధంగా ప్రజలందరికీ పోలీసులకు సంబంధించిన అంశాలపై షార్ట్ ఫిల్మ్ పోటీలు, ఇటీవల తీసిన పోలీసులకు సంబంధించిన ఫోటోగ్రఫీ కాంపిటేషన్ కూడా నిర్వహించ బడుతుంది. పోటీదారులు తమ షార్ట్ ఫిల్మ్, ఫోటోలను అక్టోబర్ 22 నుండి అక్టోబర్ 28వ తేదీ వరకు కమీషనరేట్ లోని పోలీస్ కమీషనర్ కార్యాల యంలో గల ఐటీ కోర్ కార్యాలయం నందు అందజేయవచ్చు. ఈ పోటీలలో కూడా కమీషనరేట్ లెవెల్ టాప్ ముగ్గురిని ఎంపిక చేసి బహుమతులు అందజేయబడును. పోలీస్ అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, విద్యార్థులు ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని పోలీస్ కమీషనర్ కోరారు.

# ప్రమాదకర విద్యుత్ స్తంభం ప్రజల ఆవేదన.

**- ప్రమాదం జరిగాక పరామర్శకు వస్తారా?**

**- ప్రశ్నిస్తున్న వార్డు ప్రజలు.**

**- చీకట్లో మరింత ప్రమాదం చర్యలు తీసుకోవాలంటూ విజ్ఞప్తి.**

**సూర్య చిగురుమామిడి.**



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం 7వ వార్డులో సీసీ రోడ్డుకు నడిమధ్యలో ప్రమాదకరంగా ఒక విద్యుత్ స్తంభం నిలిచి ఉండటం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. వాహనదారులు, పాదచారులు ప్రతిరోజూ ప్రమాదభీతితో ప్రయాణిస్తున్నారని గ్రామస్థులు తెలిపారు. ప్రజలు పలుమార్లు విద్యుత్ శాఖ అధికారులకు, గ్రామ పంచాయతీకి విజ్ఞప్తి చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల వార్డు ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "ప్రమాదం జరిగాక పరామర్శకు వస్తారా?" అంటూ అధికారులు స్పందించకపోవడంపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు. చీకటి సమయంలో పరిస్థితి మరింత విషమంగా మారుతోందని, వెంటనే ఆ స్తంభాన్ని పక్కకు మార్చి అవసరమైన మరమ్మత్తులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# జాతీయ స్థాయి సంగీత పోటీలలో సత్తాచాటిన పారమిత విద్యార్థులు

**సూర్య కరీంనగర్**

ఇటీవల డ్రీమర్స్ డ్రీమ్, లక్నో వారి.ఆధ్వర్యంలో జరిగిన జాతీయ స్థాయి సంగీత పోటీలలో స్థానిక నగరం లోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు పొందారని పాఠశాల డైరెక్టర్ హనుమంత రావు తెలిపారు. ఈ పోటీలలో వాయిద్య సంగీత విభాగంలో 7వ తరగతికి చెందిన కిట్ల.చరణ్ జాతీయస్థాయి 7వ స్థానం , 6వ తరగతికి చెందిన ఎ.వి.కె. కార్తీక్ జాతీయస్థాయి 24వ స్థానం మరియు గాత్ర సంగీత విభాగంలో 8వ తరగతికి చెందిన సోనాక్షి సురేష్ జాతీయస్థాయిలో 17 వ స్థానం పొంది బహుమతులు, సర్టిఫికెట్స్ అందుకున్నాడు. జాతీయస్థాయిలో బహుమతులు పొందిన విద్యార్థులను, సంగీత ఉపాధ్యాయులు జితుమణి శర్మ , కిరణ్ కుమార్ లను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ.ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రష్మిత, రాకేష్, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ, సమన్వయకర్తలు భవానీ , రబీంద్ర పాత్రో, నిఖిత లు పాల్గొన్నారు.



# మెగా జాబ్ మేళా-2025 ను సద్వినియోగం చేసుకోవాలి

## - జీఎం నలజాల రాధాకృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ బెల్లంపల్లి ఏఎంసి క్రీడా మైదానంలో ఈ నెల 26వ తేదీన నిర్వహించే మెగా జాబ్ మేళా-2025 ను సద్వినియోగం చేసుకోవాలని మందమర్రి ఏరియా జీఎం నలజాల రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ నలజాల రాధాకృష్ణ మాట్లా డుతూ బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి లోని ఏ.ఎం.సీ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి సంస్థ, నోబెల్ ఎంపవర్మెంట్, వారిచే సంయుక్తంగా మెగా జాబ్ మేళా%-%2025 ను నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు మందమర్రి, బెల్లంపల్లి, పరిసర ప్రాంతాలలోని సుమారు 7000 మంది నిరుద్యోగ యువత రానున్నట్లు వారు తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళా కు




కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు వివరించారు. ఈ జాబ్ మేళాలో దాదాపు 70 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని అన్నారు. దాదాపు 7,000 మంది నిరుద్యోగ యువత ప్రయోజనం పొందే దిశగా ఏర్పాట్లు జరుగుతు న్నాయని అన్నారు. ముఖ్యంగా మ్యానుఫ్యాక్చరిం గ్, రిటైల్, ఐటీ, నాన్ ఐటీ, డిజిటల్ మార్కెటిం గ్, సర్వీస్ సెంటర్లకు చెందిన ప్రముఖ సంస్థలు నియామకాలు చేపట్టనున్నట్లు, సాధ్యమైనంత వరకు అదే రోజు నియామక పత్రాలు అందే విధంగా ప్రణాళికలు చేస్తున్నట్లు వారు తెలిపారు. సింగరేణి సంస్థ కేవలం బొగ్గు ఉత్పత్తి కే పరిమితం కాకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ముందుంటుందని సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ ఆదేశాలతో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి సహకార ంతో ఈ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వారు వివరించారు. ఉద్యోగాల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్ళకుండా వారి సొంత ప్రాంతం లోనే వివిధ రంగాల ప్రముఖ కంపెనీలో ఉద్యోగాలు పొందేలా ఈ వేదికను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. దీని ద్వారా స్థానిక యువత ఉజ్వల భవిష్యత్తుకు పునాది పడుతుందని ఆశిస్తున్నట్లు భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం విజయ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, గోగర్ల శోభన్ బాబు, నోబెల్ ఎంపవర్మెంట్ స్టేట్ మేనేజర్, పాల్గొన్నారు.

## మత్స్యపారిశ్రామిక సహకార సంఘం మండల అధ్యక్షుడిగా కోమల్ల రాజేశం

**సూర్య, చొప్పదండి**



మత్స్యపారిశ్రామిక సహకార సంఘం చొప్పదండి మండల అధ్యక్షుడిగా ఆర్నకొండ గ్రామానికి చెందిన కోమల్ల రాజేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మన్ పిట్టల రవీందర్ అధ్వర్యంలో బుధవారం ఈ ఎన్నికలు నిర్వహించగా రాజేశం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. చొప్పదండి మండలం లోని అన్ని గ్రామాల అధ్యక్షులు గనవేణి మల్లేశం,తాటికొండ కొమురయ్య,పిట్టల వెంకటేష్,ఎ,రవేణి మల్లేశం,గజ్జెల మల్లేశం,పిట్టల శ్రీనివాస,చొక్కల్ల అశాలు,ఐలవేణి నిరంజన్,,కనకట్ల కనుకయ్య, గడుగు రాజేశం మండల అధ్యక్షునిగా కోమల్ల రాజేశం ఎన్నుకున్న వారిలో ఉన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్టేజ్ ఆధునీకరణ

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1975-76 పదవ తరగతి పూర్వ విద్యార్థులు కాలేజీ స్టేజిని లక్ష రూపాయల ఖర్చుతో రేకులు వేయించి ఆధునీకరణ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాచ్ కో ఆర్డినేటర్ కందుకూరి ప్రకాశరావు (పెద్దన్న) మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్. స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ అమిరిశెట్టి తిరుపతి, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ 1975 - 76 ఎస్సెస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు దూడం మధుకర్, గరిగే నరేందర్, చిలగాని లక్ష్మణ్, అల్లాడి లక్షనారాయణ, కొత్తిరెడ్డి కమలాకర్ రెడ్డి, కామని శంకర్ తదితరులు పాల్గొన్నారు..



## బాధిత కుటుంబాలను పరామర్శించిన సుంకె రవిశంకర్..


**సూర్య, రామడుగు**

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన ఎలగందుల ప్రకాష్ గత రెండు రోజుల క్రితం దుబాయ్ లో మృతి చెందారు. కాగాచొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ బుధవారం ప్రకాష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రకాష్ మృతదేహాన్ని అక్కడి ఎన్నారై సభ్యుల సహకారంతో ఇండియాకు రప్పించి వారికి ఇద్దరు పిల్లలు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారని తెలుసుకొని పాఠశాల యాజమాన్య ంతో మాట్లాడి పిల్లల చదువుల ఫీజులు మాఫీ చేయాలని కోరారు. దానికి యాజమాన్యం సానుకూలంగా స్పందించారు. అలాగే రాముడు మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పాకాల పాకాల ప్రశాంత్ గౌడ్ ఆత్మహత్య చేసుకోగా వదులు కుటుంబ సభ్యులను రవిశంకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పూడూరు మల్లేశం ఎడవల్లి పాపిరెడ్డి వేల్పుల హరికృష్ణ దాసరి అరుణ్ కుమార్ సుద్దాల మల్లేశం రేణికుంట బసంతం రేణిగుంట అశోక్ దాసరి అనిల్ వేల్పుల రవి రేణికుంట శ్రావణ్ రేణిగుంట రవి రేణిగుంట ఆనంద్ దాసరి శంకర్ రేణిగుంట హరీష్ లింగంపల్లి రవి దాసరి శ్రీనివాస్ దాసరి శేఖర్ దాసరి శ్రీనివాస్ దాసరి రవీందర్ పురాణం రమేష్ తిరుమలాపూర్ మాజీ సర్పంచులు తడగొండ సత్య రాజ్ వర్మ, బక్కశెట్టి నర్సయ్య నాయకులు నర్సింబాబు బక్కశెట్టిశ్రీనివాస్అజయ్ ఖాసీం షరీఫ్ త్రినాథ్ వర్మ పాదం తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

## జి ఏస్ టి తగ్గింపు తో అన్ని వర్గాలకు మేలు

**- బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రిష్ణారెడ్డి**

**సూర్య, చొప్పదండి**



మోడీ సర్కార్ తీసుకున్న జీఎస్టీ పన్నుల తగ్గింపుతో సబ్బులు పేస్టుల నుండి సిమెంట్ దాక టీవీల నుండి మోటార్ సైకిళ్ళు , కార్లు, ట్రాక్టర్ లు , వరి కోత మిషన్ల ధరలు తగ్గి అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు.బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పలు వ్యాపార వాణిజ్య సంస్థ లను సందర్శించారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్, గుండేటి శివ,జిట్ట కుమార్,తాడూరి రామకృష్ణ,గుండె వెంకటేష్ ,అర్ధవెల్లి శ్రీను,స్వర్గం కళ్యాణ్, గుజ్జేటి శ్రీకాంత్, పెద్ది సాగర్, బొడిగె శ్రవణ్ పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

**సూర్య, కోరుట్ల రూరల్**



జిల్లా సహకార ఆడిట్ అధికారి సత్య నారాయణ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలను నిర్వాహకులు కల్పించాలని జిల్లా సహకార ఆడిట్ అధికారి సత్యనారాయణ అన్నారు బుధవారం మండల కేంద్రం లో సింగిల్ విండో కార్యాలయం లో,కోరుట్ల చిన్నమెట్టుపల్లి, ఎకీన్ పూర్,మాదాపూర్, ఐలపూర్, పైడిమడుగు సింగిల్ విండోల పరిధిలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రల ఇంచార్జులతో వరి ధాన్యం కొనుగోలు నిర్వహణ పై జిల్లా సహకార ఆడిట్ అధికారి సత్యనారాయణ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో జిల్లా సహకార ఆడిట్ అధికారి మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలన్నారు ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు పాటిస్తూ నిర్వాహకులు కొనుగోళ్లు చేయాలన్నారు ఈ సమావేశం లో అసిస్టెంట్ రిజిస్టర్ మల్లేశం గారు. ఆడప్పన్ ఆఫీసర్ వేణుమాధవ్ గారు. సింగిల్ విండో కార్యదర్శులు బుచ్చయ్య, సంతోష్, మహేందర్, బాబా, జగదీష్, అనిల్,మరియు ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు. ట్యాబ్ ఆపరేటర్స్ పాల్గొన్నారు.

## చిన్నజీయర్ స్వామి తిరునక్షత్రం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణీ

**సూర్య, హుజురాబాద్**



త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి తిరునక్షత్ర మహోత్సవాను పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖా నలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "జీవసేవే మాధవసేవ" అనే దివ్య సందేశాన్ని ఆయన ప్రజలకు చెప్పారని, అందుకోసమే తోటి మానవులకు చేయూతనివ్వడానికి ముందుకు వచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి అధ్యక్షులు యతిపతి అరుణ్ కుమార్, సభ్యులు డాక్టర్ దివిటి అంజనీ దేవి, నిరంజన్ కుమార్, శ్రీ వాణి, అక్కినపల్లి శ్రావణ్, గుద్దేలుగుల చైతన్య, చిందురాల శ్రీనివాస్, చల్లూరి శ్రీధర్, సత్యదర్శన్, సుమన్, శ్రేయ, విష్ణుప్రియ, అమూల్య, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకాల అతికివేసిన పేపర్లు తొలగించేదెవరూ...?

**-ఎన్నికల కోడ్ లేదు కదా...!**

**సూర్య, సెంటినరీ కాలనీ**

స్థానిక పంచాయతీ ఎన్నికలుం టాయని...అన్ని గ్రామాలలో శిలాఫల కాలకు పంచాయతీ అధికారులు పేపర్లు అతికించారు. 8వ తేదీన ఎన్నికల కోడ్ ను రద్దు చేసిన విషయం విదితమే. వీటిని ఎవరు? తొలగించేది! అన్న చర్చ నడుస్తోంది.



**- పివిరావుజ సూర్య, సెంటినరీ కాలనీ**

## ఘనంగా స్వేరోస్ డే సంబరాలు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో గురుకుల వ్యవస్థాపకులు ఎస్.ఆర్. శంకరన్ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వేరోస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాతంగి మారుతి స్వేరో జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఆర్. శంకరన్ సామాజిక న్యాయం, సమానత్వం, బహుజన అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకి తం చేసిన మహనీయుడని కొనియాడారు. దళితులు, గిరిజనులు, వెనుక బడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన నిరంతరం కృషి చేసిన సేవామూర్తి అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పటికీ శంకరన్ హృదయం ఎల్లప్పుడూ బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల ఆశయ సాధన వైపే మొగ్గిందని తెలిపారు. శంకరన్ స్థాపించిన గురుకుల వ్యవస్థలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 2012లో స్వేరో సిద్ధాంతాన్ని రూపొందించారని, ఈ సిద్ధాంతం సామాజిక న్యాయం కోసం కొత్త దిశను చూపించిందని అన్నారు. అందుకే ఎస్ఆర్. శంకరన్ జన్మదినమైన అక్టోబర్ 22ను స్వేరోస్ ఆవిర్భావ దినంగా జరుపుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో దాసరపు శివ సాయి, గోపికృష్ణ, శివ సాయి, ప్రభాస్, శ్రీకాంత్, ఓదెలు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**

మండలం లోని పలు గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు.మండలం లోని చింతలూరు మాజీ ఉప సర్పంచ్,బషీర్ పల్లి కి చెందిన కిషన్ నాయక్ భార్య కాంత అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను,ఇటిక్యాల గ్రామానికి చెందిన సోమ రాజిరెడ్డి భార్య రాధ గుండె పోటు తో మరణించగా వారి కుటుంబ సభ్యులను,రాయికల్ మాజీ ఎంపిటిసి బూర్గుల రాజేందర్ అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను,అలాగే రాయికల్ కి చెందిన అనుమల్ల మల్లేశ్వర్ మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ పరామర్శించారు.వీరివెంట రాయికల్ పట్టణ,మండల నాయకులు తదితరులు ఉన్నారు.



# యాదవులు రాజకీయ శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య ముత్తారం**

యాదవులు రాజకీయ శిక్షణా శిబిరాన్ని సద్విని యోగం చేసుకోవాలి. యాదవ సమాజానికి రాజకీయ అవగాహన, నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించేందుకు ఈ నెల 24న యాదవ రాజకీయ శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అఖిల భారత యాదవ మహాసభ ముత్తారం మండల అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు కాసు తిరుపతి యాదవ్, చెల్కల యుగేందర్ యాదవ్ లు అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానకొండూరు మండలం ఖాదర్ గూడెం గ్రామంలోని ఫామ్ అరవింద వేదికగా శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఒక రోజు శిక్షణా తరగతులు నిర్వహించబడ తాయని, కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు చెందిన యాదవ సమాజానికి చెందిన నాయకు లు, యువకులు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయదలచిన ఆశావహులు ఈ శిబిరంలో




పాల్గొనవచ్చని తెలిపారు. సామాజిక, రాజకీయ రంగాల్లో సమాజం మరింత ముందు కు సాగేందుకు ఈ శిక్షణా కార్యక్రమం దోహద పడుతుందని పేర్కొన్నారు. శిబిరంలో ప్రముఖ రాజకీయ విశ్లేషకులు, సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పాల్గొని రాజకీయ చైతన్యం, వ్యూహాత్మక ప్రణాళిక, నాయకత్వ నిర్మాణం, యాదవ సమాజం బలపరిచే మార్గాలు, ఎన్నికల నిర్వహణ వంటి అంశాలపై మార్గదర్శనం చేయనున్నారన్నారు. యాదవ సమాజం ప్రజా జీవితంలో మరింత స్థానం సంపాదించాలంటే విద్య, నాయకత్వం, సమైక్యత అవసరమని గుర్తుచేశారు. ఈ శిబిరంలో యువతకు మార్గ దర్శకత్వం లభిస్తుందని, ప్రతి గ్రామం వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి గా పోటీ చేయాలనుకున్న యాదవులు పార్టీలకు అతీతంగా ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనాలని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో యాదవ సమాజం రాజకీయంగా బలోపేతం కావడమే లక్ష్యంగా ఈ శిక్షణా కార్యక్రమం రూపుదిద్దుకు న్నదని తెలి పారు. ఈ సదవకాశాన్ని యాదవ సోదరులు, సోదరీమణులు సద్వినియోగం చేసుకోవాలని, సమాజ అభివృద్ధికి చురుకుగా పాలుపంచుకోవా లని పిలుపునిచ్చారు. యాదవ సమాజ అభివృద్ధి కి, రాజకీయ ఎదుగుదలకు కృషి చేయాలనే సంకల్పంతో రాజకీయ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్న సౌగాని కొమురయ్య యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఫ్లాగ్ డే కార్యక్రమం

**- పోలీస్ కళాబృందం ప్రజల్లో అవగాహన కల్పించింది**

**సూర్య యైటింక్లయిన్ కాలనీ.**

పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా బుధవారం గోదావరి ఖని 8వ కాలనీలోని సిర్కే బస్ స్టాప్ వద్ద పోలీస్ ఫ్లాగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబర్ కిశోర్ ఝా, ఐపీఎస్, డి.ఐ.జి., రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆదేశానుసారం టూ




టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా అమరులైన పోలీసుల స్మారకార్థం మౌనం పాటించారు. అనంతరం కళాబృంద సభ్యులు డప్పు చప్పులతో పాటలు పాడుతూ పోలీసుల త్యాగాలను ప్రజలకు గుర్తు చేశారు. ప్రజలు పోలీసులతో మమేకమై, వారి సేవలను గౌరవించాలని సూచించారు. అదనంగా కళాబృందం కుటుంబ కలహాలు, మద్యపానం, యువతలో మత్తు పదార్థాల వాడకం, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఐ. ఎండి అహ్మదుల్లా, సిబ్బంది ఎం. శంకర్, ఎం. పూర్ణచందర్, ఎన్. కళ్యాణ్, అలాగే కళాబృంద ఇన్‌చార్జ్ శ్రీనివాస్, భద్రయ్య, సదానందం, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ జేఏసీ ఆధ్వర్యంలో డిసిహెచ్ఓ కు ఘన సన్మానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**




పెద్దపల్లి జిల్లా డీసీహెచ్‌వో శ్రీధర్‌ను బుధవారం బీసీ జేఏసీ నేతలు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బీసీ జేఏసీ నేతలు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా జిల్లా ఆసుపత్రి, మాత శిశు సంరక్షణ కేంద్రాల్లో రోగులకు మెరుగైన వైద్యం అందించటంతో పాటు, అన్నిరకాల సేవలు కల్పించటంలో విశేష సేవలందిస్తున్నారని డీసీహెచ్‌వో శ్రీధర్‌ను కొనియాడారు. దీంతో పేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన రోగులకు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కార్పొరేట్ ఆసుపత్రుల్లో లభించే సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రధానంగా పెద్దపల్లిలో ప్రసూతి వైద్యం, డయాలసిస్, గుండెకు సంబంధించిన అన్ని పరీక్షలు, అన్ని రకముల విభాగాలకు సంబంధించినటువంటి ఓపి సేవలు మరియు ఇన్‌పేషెంట్ సేవలు అందిస్తున్నటు వంటి పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లకు మరియు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ సందర్భంగా డాక్టర్ శ్రీధర్‌ను ఘనంగా సన్మానించిన బీసీ జేఏసీ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి బీసీ జేఏసీ ప్రధాన నాయకులు కొండి సతీష్, తాడూరి శ్రీమాన్, ఆకుల స్వామి వివేక్ పటేల్ కోమటిపల్లి రాజేందర్ నేత, రాజగోపాల్ , యాదవ చారిటబుల్ ట్రస్ట్ మారం తిరుపతి యాదవ్, శిలారపు పర్వతాలు, రాజు చారి, మొదలగు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఆర్జీ-2 డివిజన్ లో పర్యటించిన వర్క్ షాప్స్ జీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా కు జీఎం కొండారెడ్డి శ్రీనివాస్ (వర్క్ షాప్స్ & ఎనర్జీ మేనేజ్మెంట్) విచ్చేసిన సందర్భంగా జిఎం బండి వెంకటయ్య, అన్ని విభాగాల అధికారులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం రాముడు, పర్సనల్ డీజీఎం అరవింద్ రావు, వర్క్ షాప్ డీజీఎం రాంరెడ్డి, ఎజిఎం (ఈ&ఎం) సుజన్ మెహరా, డీజీఎం (ఎఫ్&ఎ) రామచంద్ర, తిరుపతి రెడ్డి, ఎన్విరాన్మెంట్ సురేష్ బాబు, వేణుగోపాల్, ఎస్టేట్ అధికారిని సునీత, ఐటీ మేనేజర్ అశ్విని, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహ్మద్, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

**-మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోనీ పాండవుల గుట్టపై నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని మండలంలోని అయ్యప్ప భక్తులు, మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్



అన్నారు. బుధవారం ఆలయ విగ్రహ ప్రతిష్టాపన నవంబర్ 1 నుండి 03 వరకు నిర్వహించే కార్యక్రమ ఆహ్వాన పత్రిక లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా సారయ్య గౌడ్ మాట్లాడుతూ 2024 నవంబర్ 9న ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో ఆలయ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించామని, తిరిగి ఏడాదిలోపే విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టడం సంతోషదాయకమన్నారు. ఏడాదిలోపే ఆలయ నిర్మాణం కోసం దాతలు, భక్తులు అధిక సంఖ్యలో ముందుకు రావడం విరాళాలు అందిం చడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. అయ్యప్ప స్వామి కృపవల్లే తొందరలో ఆలయ నిర్మాణం జరిగిందన్నారు. మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి మండల ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో అయ్యప్ప మాల దారులు,కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు గాజనవేన సదయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సబ్బని రాయమల్లు, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్, మాజీ మార్కెట్ జిన్న రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**సూర్య కోనరావుపేట,**




పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల భాగంగా కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె. ప్రశాంత్ రెడ్డి విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరు, సాంకేతిక వినియోగం, పోలీస్ స్టేషన్ నిర్వహణ విధానం, 100 డయల్ సేవల ప్రాముఖ్యత గురించి వివరించారు. సమాజంలో మంచి పౌరుడిగా ఉండేందుకు అవసరమైన విలువలు, బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3, ఏపిఎ డివిజన్ లో వర్క్ షాప్ పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ కార్పొరేట్ వర్క్ షాప్స్ అండ్ ఎనర్జీ మేనేజ్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ కె.శ్రీనివాసులు బుధవారం రామగుండం-3, అడ్రియా ల ప్రాజెక్ట్ ఏరియా లో



పర్యటించారు. నూతనంగా వర్క్ షాప్స్ అండ్ ఎనర్జీ మేనేజ్మెంట్ విభాగం జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా ఏరియాలో పర్యటించిన సందర్భంగా జీఎం కార్యాలయం నందు అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు, రామగుండం-3 ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ సి.హెచ్.వెంకట రమణ, వారిని శాలువా తో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంత రం వారు స్థానిక 132 కె.వి. సబ్ స్టేషన్ ను సందర్శించి, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు వై.వి.శేఖర్ బాబు, కె.యాదయ్య, ఎస్వోటు జిఎంలు ఎం.రామ్మోహన్, బండి సత్య నారాయణ, పర్యావరణ అధికారి రాజారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రామిడి కుటుంబానికి అధికారుల, నాయకుల పరామర్శ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జం పేట్ గ్రామానికి చెందిన రామిడి రాధమ్మ ఇటీవల అనారో గ్యంతో మృతి చెందగా బాధిత రామిడి




కుటుంబ సభ్యులను పలువురు అధికారులు, నాయకులు బుధవారం పరామ ర్శించారు. రాధమ్మ మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. రాధమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి తోపాటు ఆయన సోదరులు రామిడి సమ్మిరెడ్డి, రామిడి రవీందర్ రెడ్డి, రామిడి వెంకట్ రెడ్డి లను పరామర్శిం చిన వారిలో మండల వ్యవసాయ అధికారి నాగార్జున, మండల పశు వైద్యాధికారి గండు సురేష్, ఓదెల మండల శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి. మాజీ సర్పంచులు పుప్పాల నాగార్జున రావు, పొన్నమనేని దేవేందర్ రావు, రాజు,నాయకులు గుడ్ల శ్రీనివాస్, ఉయ్యాల కృష్ణ లతో పాటు ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఆయా పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# జగిత్యాలను అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంట

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వం తో కలిసి పనిచేసి జగిత్యాల ను అభివృద్ధి చేసి జగిత్యాల ప్రజల రుణం తీర్చుకుంటా నని ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం జగిత్యాల పట్టణ 35 వ వార్డులో 45 లక్షలతో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అంతకముందు శంకర్ మఠం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 35 వార్డులో వర్షాకాలం లో డ్రైనేజీ అతిపెద్ద సమస్య అని దానిని పరిష్కరించడం జరిగింద న్నారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇళ్లు



డబల్ బెడ్ రూం ఇండ్ల ను మంజూరు చేసి పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానన్నారు. ఐటిఐ ను అడ్వాన్స్ టెక్నికల్ సెంటర్ గా మార్చి విద్యార్థులకు ఉపాధి అవకాశం కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందనీ తెలిపారు. 4.5 కోట్ల తో బీట్ బజార్ మార్కెట్ నిర్మాణం దాదాపు పూర్తి అయిందన్నారు.పట్టణంలో పచ్చదనం పరిశుభ్రత లో ప్రజల భాగస్వామ్యం ఉండాలి అన్నారు.రాష్ట్రంలోనే అత్యధిక నిధులు జగిత్యాల కు మంజూరు అయ్యాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన నాయకులు అడువల లక్ష్మణ్ గోలి శ్రీనివాస్ జయశ్రీ బొలుసాని శ్రీనివాస్, టివి సత్యం, సిరిసిల్ల శ్రీనివాస్, టివి సూర్యం, డి ఈ లు వరుణ్, ఎ ఈ అనిల్, టీ పి ఎస్ శ్రీకర్, మున్సిపల్ అధికారులు, మాజీ కౌన్సిలర్ లు, పట్టణ, వార్డు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ రవాణా

## - అనుమతి లేకపోతే అంతే సంగతి

**సూర్య మల్లాపూర్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పేరుతో ఇదే అదునుగా తీసుకుని ధనార్జనే ధ్యేయంగా మండలంలో అక్రమ ఇసుక, మొరం రవాణా మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. అయితే అక్రమ రవాణా లపై స్పందించిన తహశీల్దార్ మంగళవారం రెండు జేసిబిలు, ట్రాక్టర్లు పట్టుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా తహశీల్దార్ రమేష్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు సైతం మొరం, ఇసుక రవాణా లకు అనుమతులు తప్పనిసరి అన్నారు. అనుమతి లేకుండా అక్రమ రవాణాలకు పాల్పడితే అంతే సంగతి సంబంధిత వాహనాలు సీజ్ చేయిస్తామని హెచ్చరించారు.

# ఘనంగా కొమ్మిడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని నర్సింగా పూర్ గ్రామానికి చెందిన అతిథి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వారి నివాసంలో కుటుంబ సభ్యులు, వారి అభిమానుల మధ్య కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆయన అభిమానులు శాలువాలు కప్పి, పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. కాగా రాకేష్ రెడ్డి వీర అభిమాని మహ్మద్ నయీమ్ పాషా ఆధ్వర్యంలో వీణవంకలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు పోతరవేన సతీష్ యాదవ్, శ్రీపతి రెడ్డి, నల్ల కొండాల్ రెడ్డి, సునీల్, మేకల ఎల్లారెడ్డి, పర్లపెల్లి రమేష్, చొక్కారావు, దేవేందర్ రెడ్డి, రామకృష్ణ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు పండించిన చివరి వడ్ల గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## - ఎమ్మెల్యే సత్యం

**.సూర్య బోయినపల్లి..**

చొప్పదండి నియోజకవర్గం బోయినపల్లి మండలకేంద్రం లోని మార్కెట్ యార్డుతో పాటు తడగొండ, మర్లపేట, విలాసాగర్, కొదురుపాక, మాన్వాడ గ్రామాలలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను , కోరెం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం . అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు లేకుండా ధాన్యం విక్రయించుకునేలా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్, కాంగ్రెస్ మండల జిల్లా నాయకులు ప్రజాప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.



# మున్నూరు కాపు మండల స్థాయి సమావేశం

**సూర్య వీర్నపల్లి**



రాష్ట్రంలో మున్నూరు కాపు జనాభాను నిర్ణయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలకు అందిస్తామని, అందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే, సభ్యత్వ నమోదు నిర్వహిస్తున్నమని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు. బుధవారం వీర్నపల్లి మండల కేంద్రంలో లో మున్నూరు కాపు మండల స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావే శానికి ముఖ్య అతిథిగా కొండ దేవయ్య హాజరై మాట్లాడుతూ.. కులగణన సర్వే లో మున్నూరు కాపుల సంఖ్య తక్కువగా ఉందని, అందుకే రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపుల సభ్యత్వ నమోదు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేస్తామని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్నూరు కాపులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, జిల్లా కేంద్రాల్లో సంఘ భవనాలు నిర్మించాలని అన్నారు.త్వరలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో మున్నూరు కాపుల సింహ గర్జన నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య , జిల్లా ప్రధాన కార్యదర్శి పొంశెట్టి శంకర్, జిల్లా యూత్ అధ్యక్షులు మారం కుమార్ , జిల్లా ప్రచార కార్యదర్శి బండారి బాల్ రెడ్డి , ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు నంది కిషన్ జిల్లా సంయుక్త కార్యదర్శి మాచర్ల హరీష్ ,మండల అధ్యక్షులు లక్కాకుల మల్లేశం, , ప్రధాన కార్యదర్శి దాది నరసయ్య, ఉపాధ్యక్షులు ఆకుల సత్యం, కోశాధికారి శెట్టి చిన్న వెంకటయ్య, మండల నాయకులు పెంట మల్లేశం , దేవరాజు, కొమ్ము తిరుపతి, మాచర్ల వెంకటేశం, పెంచాల నర్సింగం , తాళ్ల మణిదీప్, కొమ్ము లచ్చయ్య, దాది మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తిని కలిసిన బార్ అసోసియేషన్

**సూర్య, వేములవాడ**



వేములవాడ జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు న్యాయమూర్తి జ్యోతిర్మయి ఆరు నెలల కాలం మెటర్నటీ సెలవులో వెళ్లి, నేడు తిరిగి మళ్ళీ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సనర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బెంచ్ కు బార్ కు మధ్య సత్సబంధాలు బలంగా ఉండాలని, న్యాయ వాదులకు ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీ గుజ్జే మనోహర్, సీనియర్ ఈసీ మెంబర్ కనికరపు శ్రీనివాస్, లేడీ రిప్రజెంటివ్ జక్కుల పద్మ, జూనియర్ ఈసీ మెంబర్లు యమ తిరుపతి, బూర సరిత ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం నేరెళ్ల శివార్లలో బుధవారం ద్విచక్ర వాహనం గేదెను డీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనం పై నుండి జారి పడి కాసారపు పుష్పలత తీవ్రంగా గాయపడింది. స్థానికులు 108 కు సమాచారం అందించారు. అయితే 108 వాహనం సంఘటనా స్థలానికి చేరుకునే లోపే మృతి చెందింది. సమయానికి 108 చేరుకుని ఉంటే మహిళ ప్రాణాలు దక్కేవన్న చర్చ స్థానికంగా వినిపించింది.



# పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా విద్యార్థులకు పోలీస్ అవగాహన కార్యక్రమం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

పోలీస్ అమరవీరుల దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా గోదావరి ఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాదరావు నేతృత్వంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో, సిఐ విద్యార్థులకు స్కూల్ దశ నుండే పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించా ల్సిన అవసరాన్ని వివరించారు.విద్యార్థులు పోలీస్ స్టేషన్లో రిసెప్షన్, లాక్ అప్, కోర్ట్ రూమ్, కంప్యూటర్ రూమ్, హెచ్ఎఫ్ సెట్, క్రైమ్ ఫైల్స్, 5S, CCTNS వంటి సౌకర్యాలు పోలీస్ స్టాఫ్ నిర్వర్తించే విధుల గురించి ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాద రావు, ఎస్ఐ ఎండి అహ్మదుల్లా, సిబ్బంది ఎండి యాకూబ్ హెచ్ సి, సిహెచ్ రాజయ్య, జే వెంకటేష్, ఎన్ కళ్యాణ్, ఏం కనకయ్య, ఏం పూర్ణ చందర్, సిహెచ్ రామచంద్రం, రాజ్ కుమార్, అఫ్రోజ్, ఏం మల్లేశ్వరి, ఎం శ్రీలత, కే అనుష, వీ అంజలి పాల్గొన్నారు. స్థానిక శాంతినికేతన్ స్కూల్, స్పందన స్కూల్, సింగరేణి స్కూల్ విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆగిన కస్తూరిబా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం

## - విచారణ జరుపుతున్నాం:-తహసీల్దార్ సుమన్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామంలోని కస్తూరి భా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం మధ్యంతరంలో ఆగింది. ప్రహరీ గోడ నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో కలెక్టర్ కోయ శ్రీహర్ష రూ.44 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో విద్యా సంక్షేమ మౌళిక వసతుల శాఖ డిఈ అశోక్ కుమార్, ఏఈ కుందారపు నరేష్ ల ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ ప్రేమ్ కుమార్ పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యంతరంలో ప్రహరీ గోడ నిర్మాణం ఆగింది. పాఠశాల భూమి పక్కనే ఉన్న భూమి తాను కొనుగోలు చేసానని ఒక రైతు పనులు ఆపడం జరిగింది. దీంతో ప్రహరీ గోడ నిర్మాణం ఆగిపోయింది. ఈ విషయంపై తహసీల్దార్ పర్నంది సుమన్ ను వివరణ కోరగా రైతుతో మాట్లాడమని, వారం రోజుల గడువు తీసుకున్నారని తెలిపారు. విచారణ జరుగుతుందని తెలిపారు.

# అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలిలి

## - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అన్నదాతను ఆదుకోవాలి

## - ఏలేటి నర్సింహారెడ్డి

**సూర్య, కొడిమ్యాల**



ఇటీవలి వాతావరణ మార్పుల కారణంగా రాష్ట్రవ్యాప్తం గా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. అకాల వర్షాలకు కొడిమ్యాల మండలం లో పంటలు దెబ్బతిన్నాయని. రైతులు కష్టపడి పండించిన వడ్లను విక్రయించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. ప్రభుత్వం వెంటనే అన్ని మండలాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని. రైతులు నష్టపోకుండా, ఎటువంటి కోతలు లేకుండా ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలి. రైతు చెమట చిందించిన ప్రతి గింజకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించాలి. రైతులు ఆర్థికంగా కుంగిపోకుండా రక్షించడం ప్రభుత్వ బాధ్యత. రైతు బతికితేనే రాష్ట్రం బతుకుతుంది, దేశం అభివృద్ధి చెందుతుంది.అని రైతు ఐక్య వేదిక అధ్యక్షులు ఏలేటి నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు

# రాజన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని బుధవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సతీమణి అపర్ణ దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కళ్యాణ మండపంలో ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. వారికి ఆలయ ఈవో ఎల్ రమాదేవి స్వామి అమ్మవార్ల వస్త్రాలు, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# ఉచిత ప్రయాణానికి నోచుకోని గ్రామాలు

## - బస్సు సౌకర్యం కల్పించాలని డియంకు విన్నతి

**సూర్య కోరుట్ల రూరల్**



కల్లూరు సర్వరాజ్ పూర్ గ్రామాలకు ఆర్టీసీ బస్సు లేక రెండు గ్రామాల్లో ప్రజలు ఉచిత ప్రయాణ లను కోల్పోతున్నారని విద్యార్థుల కొరకు ఉద యం సాయంత్రం మాత్రమే బస్సులు నడుస్తు న్నాయని ప్రయాణికులు లేక ఆటోలకు పరిమిత మవుతున్నారని ప్రయాణికుల సౌకర్యార్థం మధ్య లో రెండు ట్రిప్పులు నడపాలని, మాజీ సర్పంచ్ అంజయ్య కోరుట్ల మండలంలోని కల్లూరు మరియు సర్వరాజు పూర్ గ్రామాల. మహిళలకు ఉచిత. ఆర్ టి సి బస్సు సౌకర్యం కల్పించాలని టిఆర్ఎస్. పార్టీ మండల ఉపాధ్యక్షులు కల్లూరు మాజీ సర్పంచ్. వన తడుపుల అంజయ్య తెలియ జేశారు. కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్‌కు వినతి పత్రం సమర్పించగా దానికి డిఎం మనో హర్ స్పందించి అదనంగా మరొక రెండు ట్రిపు ల్ నడుపుతామని హామీ ఇచ్చారని, అంజయ్య అన్నారు. కేవలం మోడల్ స్కూల్ సౌకర్యార్థం బస్సు విద్యార్థులకు లకి ఉపయోగంగానే ఉందని రెండు గ్రామాల మహిళా సోదరీమణుల కొరకు, గత రెండు సంవత్సరాలుగా ఉచిత బస్సు సౌక ర్యం కల్పించినప్పటి నుండి కూడా కల్లూరు సర్వరాజు పల్లి గ్రామాల ప్రజలు ఉచితప్రయా ణం నోచు కోలేదని, రెండు గ్రామాలకు. బస్సు నడవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామం నుండి రాయికల్. మరియు కోరుట్ల వరకు ఉదయం నుండి సాయంత్రం వరకు నాలుగు ట్రిప్పులు. వేయవలసిందిగా ప్రత్యేకమైన విన్నపం చేయడం జరిగిందని మాజీ సర్పంచ్ అంజయ్య తెలియజేశారు. త్వర లోనే పరిశీలించి టిప్పులను పెంచే. ఏర్పాటు చేస్తామని. మేనేజర్ తెలియజేశారు.

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**సూర్య కోరుట్ల టౌన్**



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రైతులు పండించిన మొక్కజొన్న కొనుగోలు కోసం కేంద్రాలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు జువ్వాడి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మంజూరైన సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లా డుతూ రైతులకు సకాలంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభు త్వం కొనుగోలు చేస్తే మధ్య దళారులకు అమ్ముకునే దుస్థితి రాదని తాను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,దుద్దిల్ల శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు ఈనెల 8న వినతిపత్రం అందజేశానని అలాగే రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వార ప్రత్యేకంగా వినతి పత్రం పంపించా మని కొనుగోలు కేంద్రాలను మంజూరు చేసిన మంజూరు కృషి చేసిన రాష్ట్ర మంత్రులకు,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకరించిన జగిత్యాల, మేడిపల్లి శాసనసభ్యులు డాక్టర్ ఎం సంజయ్ కుమార్,డాక్టర్ మేడిపల్లి సత్యం,మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలిపారు.రైతులు తమ మొక్కజొన్న పంటను ప్రభుత్వం ప్రారంభించిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలని బయట మధ్య దళారీల కంటే రాష్ట్ర ప్రభుత్వం 2400 మద్దతు ధరతో మొక్కజొన్నలు కొనుగోలు చేస్తుందని అన్నారు.

## జగిత్యాల జిల్లా స్థాయి క్రీడ పోటీలను ప్రారంభించిన పిడి డి ఆర్ డి ఏ రఘువరన్

**సూర్య జగిత్యాల టౌన్**



మైభారత్ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని స్వామి వివేకానంద మినీ స్టేడియం మైదానంలో నిర్వహిస్తున్న డిస్టిక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ హోరా హొరిగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి జగిత్యాల జిల్లాలోని వివిధ మండలలో చుట్టుపక్కల గ్రామాలలో నుండి క్రీడాకారులు దాదాపుగా 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు పిడి డి ర్ డి ఏ రఘువరన్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి పోటీలు ప్రారంభించారు. కార్యక్రమానికి అతిథులుగా డివైఎస్ఓ రవికుమార్, డివైఓ రాంబాబ్బు, ఎక్సైజ్ సీఐ సర్వేశ్వరరావు, చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ భూమేష్ విచ్చేసి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. పోటీలో భాగం గా కబడ్డీ విభాగంలో బీర్పూర్ నక్కలపేట జట్లు ఫైనల్లోకి చేరుకున్నాయి, వాలీబాల్ సెమీస్, ఫైనల్స్ అతలిటిక్స్ ఇతర ఈవెంట్లు రేపు యధావిధిగా కొనసాగుతాయి, క్రీడా పోటీలకు వాలీబాల్ 20 జట్లు కబడ్డీ 14 జట్లు, మహిళా విభాగంలో కబడ్డీ 8 జట్లు, వాలీబాల్ 6 జట్లు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో మై భారత్ జగిత్యాల్ యువజన వాలంటరీ మారం గణేష్ ప్రోగ్రాం ఆర్గనైజర్, రవితేజ, చందు, హరీష్, సాయి ఆదిత్య, లహరి, శ్యామల, లత, పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

**- ఎంపీడీవో మహమ్మద్ సలీం**

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇందిరమ్మ పథకం ద్వారా మంజూరు కాబడిన లబ్ధిదారులతో మాట్లాడి వేగవంతంగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయించాలని పంచాయతీ కార్యద ర్శులను ఆదేశించడం జరిగింది. బుధవారం రోజున మండల ప్రజా పరి షత్ కార్యాలయంలో సమస్త పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ లబ్ధిదారులను ప్రతిరోజు వ్యక్తిగతంగా సందర్శించి వీలైనంత త్వరగా నిర్మాణాలు పూర్తి అయ్యే విధంగా తగు చర్యలు తీసుకో వాల్సిందిగా తెలిపారు. రానున్న పది రోజులలో ప్రతి గ్రామం నుండి కనీ సం రెండు ఇండ్ల ప్రారంభోత్సవాలు జరిగే విధంగా సంబంధిత గృహ యజమానులతో, నిర్మాణం చేయు మేస్త్రీలతో మాట్లాడి వేగంగా పనులు పూర్తి చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించడం జరిగింది. మంజూరు కాబడి ఇప్పటివరకు కూడా పనులు ప్రారంభించని లబ్ధిదారు లకు నోటీసులు జారీ చేసి వెంటనే ప్రారంభించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అదేవిధంగా నిరుపేదలైనటువంటి లబ్ధిదారులకు ఆర్థిక సహాయం కొరకు మహిళా సమాఖ్య ద్వారా కూడా లోన్లు ఇప్పించడం జరుగుతుందని అవసరమున్న వారికి మహిళా సమాఖ్య ద్వారా ఆర్థిక సహాయం అందే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పంచాయతీ కార్యదర్శులు ఆదేశించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్**

**సూర్య, గొల్లపల్లి**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ భీమా సంతోష్ అన్నారు. సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం రోజున ఏఎంసి చైర్మన్ భీమా సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొను గోలు కేంద్రాల్లో క్వింటాలు వరికి రూ.2389, మొక్కజొన్నకు రూ.2400 మద్దతు ధర లభిస్తుందని అన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి, ప్యాక్స్ సీఈఓ సుధాకర్, ఏఎంసీ సెక్రటరీ వరలక్ష్మి, డైరెక్టర్లు అత్తెన శివయ్య, తిరుపతి, మాజీ సర్పంచులు సత్యనారాయణ గౌడ్, అరవింద్ గౌడ్, ఉప సర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ కమిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాన రహదారులకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలి

**- ఎంపీడీవో మహమ్మద్ సలీం**

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంలోని అన్ని గ్రామాలకు ఉన్నటువంటి ప్రధాన రహదారుల కు ఇరువైపులా గల పిచ్చి మొక్కల ను తొలగించాలని ఇబ్రహీంపట్నం ఎంపీడీవో మహమ్మద్ సలీం పంచాయ తీ కార్యదర్శులను ఆదేశించారు. ప్రధాన రహదారులకు ఇరువైపులా రోడ్డు వరకు పిచ్చి మొక్కలు పెరగడంతో వాహనదారులకు రోడ్డు చాలా ఇరుకు గా కాబడి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున వెంటనే అన్ని గ్రా మాలలో పిచ్చి మొక్కలు తొలగించాలని తెలిపారు ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ పరిధిలో ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్నటువంటి పిచ్చి మొక్కలను తొలగిస్తున్న పనులను పరిశీలించి లోపలి వరకు కూడా ఎలాం టి పిచ్చి మొక్కలు లేకుండా జాగ్రత్తగా తొలగించాలని మొక్కలు తొలగించే సమయంలో కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించడం జరి గింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అర్షద్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు వంశీ పాల్గొన్నారు.

## ఇరాక్‌లో వలస జీవి గుండెపోటుతో మృతి

**సూర్య పెగడపల్లి**



రెక్కాడితే గాని డొక్కనిండని నిరుపేద కుటుంబ పోషణ కై, వలస వెళ్లి నానా కష్టాలు అనుభవించి సంపాదించి న నాలుగు రాళ్లు ఇంటికి పంపి తమ కుటుంబ సభ్యు లు ఆనందంగా ఉండాలని లక్ష్యసాధన కై తపిస్తున్న సమయంలో గుండెపోటు రూపంలో వలస జీవి రమేష్ ను మృత్యువు కబలించింది. మండల కేంద్రానికి చెందిన నిమ్మని రమేశ్ (55) అనే వ్యక్తి ఇరాక్ లో గుండె పోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం.. జీవనోపాధి నిమిత్తం ఏడాది క్రితం ఇరాక్ దేశానికి వెళ్లిన రమేశ్, బుధవారం ఇంటికి వచ్చేందుకు గాను మంగ ళవారమే విమాన టికెట్ కూడా బుక్ చేసుకున్నట్లు తెలిపారు. మంగళవా రం సాయంత్రం రమేశ్ గుండె పోటుకు గురికాగా, స్థానికులు హాస్పిటల్ కు తరలించారని, చికిత్స పొందుతూ రమేశ్ రాత్రి మృతి చెందినట్లు వారు వివరించారు.రమేష్ కు భార్య లక్ష్మి, కొడుకు, కూతురు ఉన్నారు. ఇంటికి వచ్చేందుకు టికెట్ కూడా బుక్ చేసుకుని రావడానికి సిద్దమవుతున్న నేప ధ్యంలో రమేశ్ గుండె పోటుతో ఇరాక్ లోనే మృతి చెందడం పట్ల పెగడ పల్లిలో విషాదం నెలకొంది. అతడి మృతి పట్ల కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. రమేశ్ మృత దేహం త్వరగా స్వగ్రామం వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## అదనపు తరగతి గది నిర్మాణ పనుల పరిశీలన

**సూర్య మెట్‌పల్లి**



పట్టణంలోని 12వ వార్డు డిడి నగర్ ప్రభుత్వ పాం శాలలో నిర్మిస్తున్న అదనపు కంప్యూటర్ తరగతి గది నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకిర్ సిద్ధికి బుధవారం పరిశీలించి తరగతి గది నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం విద్యా ర్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. డిడి నగర్ ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ అదనపు తరగతి గది నిర్మాణానికి ప్రభుత్వం 14 లక్షల రూపా యలను మంజూరు చేసింది. అదనపు తరగతి గది నిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు షాకీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో హెడ్మాస్టర్ వేణు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ జవాన్‌పై కలెక్టర్‌కు ఫిర్యాదు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



కోరుట్ల మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పని చేస్తున్న వేల్పుల భారతి అదే మున్సిపాలిటీలో జవాన్ గా పని చేస్తున్న చిట్యాల రాజ్ కుమార్ పై బుధవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది. జవా న్ తనను లైంగికంగా వేదిస్తున్నాడని, లేదా నెలకు వెయ్యి రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయమై సానిటరీ ఇన్స్పెక్టర్, మున్సిపల్ కమీషనర్‌కు కూడా ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో కలెక్టర్ కు ఫిర్యాదు చేసినట్టు బాధితురాలు తెలిపింది.

## పోషకాహారం పక్కగా అందించాలి

**- గర్భిణీలు బాలింతలు పిల్లలకు**

**- నాణ్యతతో కూడిన ఆహారం అందించాలి**

**- జిల్లా సంక్షేమ అధికారి పి. లక్ష్మీరాజం**

**సూర్య బోయినపల్లి**

మండలంలోని కొదురుపాక సెక్టార్ లోని వెంకటరావుపల్లి అంగన్వాడీ కేంద్రం ఆకస్మికంగా పిడి లక్ష్మీరా జం పరిశీలించరు. ఈ సందర్భంగా పిల్లల యొక్క పూర్వ ప్రాథమిక విద్య స్థాయిలను పరిశీలించరు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా ఆకాశ దీపోత్సవం వేడుకలు.

## - నెల రోజులపాటు ఆలయంలో దీపోత్స వేడుకలు

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల కేంద్రంలోని శివాలయం,వైష్ణవ ఆలయంలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని కార్తీకమాసాన్ని పురస్కరించుకొని అర్చకుల ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా నిర్వహించారు.మండలంలోని సుందరగిరిలో వెలసిన శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆకాశ దీపోత్సవం ఆలయ చైర్మన్ చొల్లోటి శంకరయ్య సతీసమేతంగా విచ్చేసి వైభవంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఆలయ చైర్మన్ ఆకాశదీపం ప్రాధాన్యత గురించి మాట్లాడుతూ దీపం వెలిగించి నూనె పోసిన ఈ దీపాన్ని దర్శించుకుని నమస్కరించుకున్న పుణ్య ప్రాప్తి కలుగుతుందని అన్నారు.మనలోని అజ్ఞాన అవివేకాలు తొలగిపోతాయని,అంతేకాకుండా పితృదేవతలు కూడా సంతుష్టులులవుతారని చెప్పారు.ఆకాశదీపం శివ,కేశవ తేజస్సు జగత్తుకు అందిస్తుందని వెల్లడించారు,శివ కేశవులకి ఎంతో



ప్రియమైనది కార్తీక మాసం ఈ మాసం ప్రారంభం కాగానే దేవాలయాల్లో ధ్వజస్తంభానికి ఆకాశదీపం వేలాడదీ స్తుంటారు. ఓ గుండ్రని ఇత్తడి పాత్రలో నూనె పోసి దీపాన్ని వెలిగిస్తారని అన్నారు.అంతేకాకుండా ఆకాశదీపం పితృదేవతలకు మార్గాన్ని చూపుతుందని వివరించారు. తాడు సాయంతోపాత్రను పైకి పంపించి ద్వేస్తంభం పై బాగాన వేలాడదీస్తారు అనిచెప్పారు ఆకాశదీపం పిలవడానికి,వేలాడదీయడానికి ఓ కారణముంది ఆకాశమార్గాన ప్రయాణించే పితృదేవతల కోసమని కార్తీక పురాణం చెపుతుంది అన్నారు.ఈ దీపాలు వెలిగిస్తూ "దామోదర మావాహయామి"అని త్రయంబక మావా హయామి,అని శివకేశవులను ఆహ్వానిస్తూ వెలిగిస్తారు అని చెప్పారు.సమాజంలో అజ్ఞానపు చీకట్లు తొలిగిపోతాయి కాంతి వలె మనలో ఆధ్యాత్మిక జ్యోతి ప్రజ్వలనం అవుతుంది అని దీపానికి ఎంతో ప్రాధాన్యత ఉన్న కార్తీక మాసం ప్రారంభం కూడా ఆకాశదీపం తో జరుగుతుందని ఆలయ చైర్మన్ అన్నారు.అనంతరం అర్చకులు శేషం శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ కార్తీక మాసంలో దీప దానం అలాగే సాలగ్రామ దానం చేస్తే,శ్రీమహావిష్ణువు, అష్టలక్ష్మి అనుగ్రహం లభిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పూల లచ్చిరెడ్డి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ బూట్ల కవిత, జీల సంపత్, ఎలగందుల శారద,శేషం నరసింహచార్యులు, బొల్లుమల్ల కనకయ్య,బొల్లబత్తిని లక్ష్మి,మాడిశెట్టి స్వరాజ్ లక్ష్మి,చీకోటి సత్యవతి,బోల్లబత్తిని వరలక్ష్మి,బొల్లబత్తి వెంకటేశం ఆలయ సిబ్బంది,భక్తులు తదితరులు ఉన్నారు.

## పోలీసు అమరవీరుల త్యాగాలు మరచిపోలేనివి.

**- సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి,కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



విధి నిర్వహణలో పోలీస్ అమరవీరుల త్యాగాలను ఎప్పటికీ మరిచిపోలేని వని సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై వెంకటేష్ లు అన్నారు. బుధవారం కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల సంస్కరణ వారోత్సవాల్లో సందర్భంగా ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ ప్రతినిత్యం ప్రజల రక్షణ కోసం కర్తవ్య దీక్షతో ప్రాణ త్యాగాలు చేసిన యోధుల సేవలు ఎంతో పూర్తిదాయకమన్నారు. ప్రజలు పండుగలు జరుపుకుంటున్న సమయంలో పోలీసులు తమ విధుల్లో నిమగ్నమై ప్రజల భద్రత కోసం పనిచేస్తారన్నారు. అవసరమైతే ప్రాణాలను సైతం విధి నిర్వహణలో ప్రాణ త్యాగం చేసైనా ప్రజల భద్రత కోసం నిరంతరం శ్రమిస్తారన్నారు. పోలీసుల త్యాగాల ఫలితంగానే ప్రజలు ప్రశాంతంగా జీవిస్తున్నారన్నారు. అక్టోబర్ 31 వరకు పోలీసుల స్మారకంగా నివాళులర్పిస్తూ పలు కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించి అమరుల త్యాగాలను స్మరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నీలిమ, హెడ్ కానిస్టేబుల్ ఆనందం, కానిస్టేబుల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల విధులు, బాధ్యతలపై విద్యార్థులకు ఓపెన్ హౌస్

**- వేములవాడ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్**

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో బుధవారం ఆర్ఎస్ఐ రాజు, సిబ్బందితో కలిసి సీఐ వీర ప్రసాద్ ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పోలీసు శాఖ యొక్క పనితీరు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకు న్నారు. విద్యార్థులు పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, పోలీసుల విధులు, వారి బాధ్యతలపై అవగాహన పొందారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, వాటిని పాటించే అవసరాన్ని వివరించే ప్రదర్శనలు, చర్చలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలలో చిన్ననా గోటి నుండి పౌర బాధ్యతా భావం, భద్రతపైన అవగాహన పెంచే ప్రయత్నం చేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, తమ సందేహాలను అడిగి, అధికారుల నుంచి సమాధానాలు పొందారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వీరా ప్రసాద్ మాట్లా డుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు పోలీసుల, ప్రజల మధ్య నమ్మ కాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని, భవిష్యత్ తరాలకి బాధ్యత గల పౌరులుగా మారేందుకు ఇవి బలమైన పునాది అవుతాయని పేర్కొన్నారు.

## మండలంలో రోడ్లకు నిధులు మంజూరు..

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలంలోని కంచర్ల నుండి ఎగ్లాస్పూర్ వరకు గర్జనపల్లి నుండి సీతారాం నాయక్ తండ మద్దిమల నుండి గుండారం వరకు వంటి వన్ పల్లి నుండి శాంతినగర్ వరకు బావు నాయక్ తండ గున్నారం వరకు అడవి పదిర గ్రామంలో 2 కలవట్లు నిర్మాణానికి అలాగే 22 కోట్లతో డాంబర్ రోడ్డు నిర్మాణానికి శాంక్షన్ అయ్యాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మంజూరైన ఈ నిధులు మండలంలోని వివిధ గ్రామాలకు రోడ్లను మెరుగుపరచడానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ రాముల నాయక్ ,వైస్ చైర్మన్ లక్ష్మణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల ఆత్మగౌరవ పోరాటాలకు స్ఫూర్తి ప్రదాత కొమురం భీమ్

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**సూర్య,రాయికల్**



ఆదివాసీ గిరిజనుల ఆరాధ్యదైవం, అస్తిత్వ,ఆత్మగౌరవ పోరాటాలకు స్ఫూర్తి ప్రదాత కొమురం భీమ్ అని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. కొమురం భీమ్ జయంతి సందర్భంగా రాయికల్ పట్టణంలో కొమురం భీం విగ్రహానికి ఎమ్మెల్యే పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీల అభ్యున్నతి కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి కొమురం భీమ్ అని,ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి సంఘం నాయకులు, రాయికల్ పట్టణ,మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్మికుని కుటుంబానికి 10లక్షల బీమా చెక్కు అందజేత

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలం లోని సబ్బితం గ్రామ పంచాయతి లో పారిశుధ్య కార్మికుడు ఏడేళ్ల నర్సయ్య ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా ఇండియన్ ఓవర్సిస్ బ్యాంక్ ప్రతినిధులు 10 లక్షల భీమా చెక్కును కుటుంబ సభ్యులకు అందించారు. నర్సయ్య కూ బ్యాంకు లో ఖాతా ఉండటం తో ఐ వో బి సురక్ష పథకం కింద రూ. 354 చెల్లించగా ప్రమాద వశత్తు రోడ్డు ప్రమాదం లో మృతి చెందడంతో 10 లక్షల భీమా వర్తించినట్లు బ్యాంక్ మేనేజర్ రమేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు భీమా చేయించుకొని కుటుంబానికి బాసటగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో బ్యాంక్ క్యాషియర్ సతీష్, బ్యాంక్ సిబ్బంది ప్రసాద్, సాగర్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు వెళ్లి తిరిగిరాని లోకాలకు

**సూర్య,కోనరావుపేట**



అంత్యక్రియలకు వెళ్తూ జరిగిన ప్రమాదంలో మహిళ మృతిచెందిన ఘటన కోనరావుపేట మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన దొబ్బల మరియమ్మ (45) ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ గ్రామంలో బంధువు మరణంతో అంత్యక్రియలకు వెళ్లి వస్తుండగా, అక్కపల్లి బుగ్గ రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడింది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో మరియమ్మను వెంటనే ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతిచెందింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు

**- శనివారం 20 కి.మీ సైకిల్ ర్యాలీ**

**- పోస్టర్, రూట్ మ్యాప్‌లను ఆవిష్కరించిన సీపీ గౌష్ ఆలం**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పోలీస్ కమీషనరేట్: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల అక్టోబర్ 25వ తేదీ శనివారం రోజున నిర్వహించబోయే సైకిల్ ర్యాలీకి సంబంధించిన పోస్టర్ మరియు రూట్ మ్యాప్‌లను కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం, ఐ.పి.ఎస్. తన కార్యాలయంలో ఆవిష్కరించారు.శనివారం ఉదయం ఈ సైకిల్ ర్యాలీ పోలీస్ పరేడ్ గ్రౌండ్ నుండి ప్రారంభమవుతుందని సీపీ తెలిపారు. పరేడ్ గ్రౌండ్ నుండి మొదలై బస్ స్టేషన్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, కెమిస్ట్ భవన్ మీదుగా సాగి, ఎలక్ట్రిసిటీ కార్యాలయం వద్ద యూ టర్న్ తీసుకుంటుంది. అనంతరం కోర్ట్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా, గాంధీ చౌరస్తా, నాఖా చౌరస్తా, బోట్ చౌరస్తా, కమాన్ చౌరస్తా, తిరిగి బస్టాండ్ సర్కిల్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా ప్రయాణించి పోలీస్ పరేడ్ గ్రౌండ్ వద్ద ముగుస్తుందని ఆయన వివరించారు. ఈ సైక్లింగ్ ర్యాలీ నగరంలో దాదాపు 20 కిలోమీటర్ల మేర జరగనుందని సీపీ పేర్కొన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో ప్రజలను భాగస్వామ్యం చేసే ఉద్దేశ్యంతో అక్టోబర్ 31వ తేదీ వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు. ఈ పోలీస్ అమరవీరుల వారోత్సవాలను విజయవంతం చేయడానికి ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఈ పోటీలలో, కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం కోరారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శ

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామనికి చెందిన బి అర్ ఎస్ పార్టీ మండల నాయకులు ప్యాక్స్ డైరెక్టర్ గజ్జెల ఆనందం కుటుంబాన్ని ప్రజా సంఘాల నాయకులు అరుణ్ కుమార్ పరామర్శించారు. ఆయన చిత్రపటానికి ప్రజా సంఘాల నాయకులు అరుణ్ కుమార్,కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు రాకేష్, బీఎస్పీ నియోజక వర్గం ఇంచార్జి కొమురయ్య నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలనీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాగరాజు,గజ్జెల అశోక్, రంజిత్, నాంపల్లి, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.



## అనుమతి లేకుండా ఇసుక రవాణా

**- ఇద్దరు అరెస్ట్, రెండు ట్రాక్టర్లు సీజ్**

**సూర్య కరీంనగర్**

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామానికి చెందిన పిట్టల తిరుపతి, మద్దెల శ్రవణ్ కుమార్ ఇద్దరు చేగుర్తి నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను ట్రాక్టర్లలో కరీంనగర్‌కు రవాణా చేస్తుండగా, బొమ్మకల్ వద్ద కరీంనగర్ రూరల్ పోలీసులు అడ్డుకొని తనిఖీ చేశారు.తనిఖీలో ఇసుక రవాణాకు ఎటువంటి అనుమతులు లేవని తేలడంతో, రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి, నిందితులిద్దరిపై కేసు నమోదు చేయబడిందని కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపారు.నిందితులను కోర్టుకు తరలించగా, సీజ్ చేసిన ట్రాక్టర్లను కూడా కోర్టుకు పంపించనున్నట్లు చెప్పారు. ఇకపై అనుమతి లేకుండా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, రిమాండ్‌కు పంపుతామని హెచ్చరించారు.



# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం కృషి

### - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో ఫ్యాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తూ కొనుగోలు చేస్తున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వంలో రైతులకు నాణ్యమైన విద్యుత్, ఎరువులు,మేలైన వంగడాలను ప్రభుత్వం తరుపున



అందిస్తున్నామని తెలిపారు. రైతులకు ఏక కాలంలో రైతు ప్రయోజనాలు కోసం 20 వేల కోట్ల మేర రుణమాఫీ చేయడం జరిగిందని వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీలకు ఇవ్వడం జరిగిందని తెలిపారు.సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్ కు అదనంగా రూ. 500 ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగల వాన వల్ల నష్టపోయిన రైతులకు ఆదుకున్నామని పేర్కొన్నారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన " కర్ర సత్య ప్రసన్న వెంకటరామిరెడ్డి".

**సూర్య రామడుగు**

రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బెడబుద్గ జంగాల యూత్ అధ్యక్షులు మిరియాల సంజయ్ జ్యోతి దంపతుల కుమార్తె 21వ రోజు నామకరణం సందర్భంగా గోపాల్రావుపేట తాజా మాజీ సర్పంచ్ కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నవెంకటరాంరెడ్డి మండల తాజా మాజీ ఎంపీపీమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జువ్వాజి హరీష్ కలిసి చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోగ్రామ శాఖ అధ్యక్షులు మహేష్ తాజా మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి కళ్యాణ్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మీనారాయణ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యపారిశ్రామిక సహకార సంఘం మండల అధ్యక్షుడిగా కోమల్ల రాజేశం

**సూర్య, చొప్పదండి**

మత్స్యపారిశ్రామిక సహకార సంఘం చొప్పదండి మండల అధ్యక్షుడిగా ఆర్నకొండ గ్రామానికి చెందిన కోమల్ల రాజేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా చైర్మెన్ పిట్టల రవీందర్ అధ్వర్యంలో బుధవారం ఈ ఎన్నికలు నిర్వహించగా రాజేశం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. చొప్పదండి మండలం లోని అన్ని గ్రామాల అధ్యక్షులు గనవేణి మల్లేశం,తాటికొండ కొమురయ్య,పిట్టల వెంకటేష్ఎ,రవేణి మల్లేశం,గజ్జెల మల్లేశం,పిట్టల శ్రీనివాస,చొక్కల్ల అశాలు,ఐలవేణి నిరంజన్,,కనకట్ల కనుకయ్య, గడుగు రాజేశం మండల అధ్యక్షునిగా కోమల్ల రాజేశం ఎన్నుకున్న వారిలో ఉన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాలేజీ స్టేజ్ ఆధునీకరణ

**సూర్య - సుల్తానాబాద్**

సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1975-76 పదవ తరగతి పూర్వ విద్యార్థులు కాలేజీ స్టేజిని లక్ష రూపాయల ఖర్చుతో రేకులు వేయించి ఆధునీకరణ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాచ్ కో ఆర్డినేటర్ కందుకూరి ప్రకాశరావు (పెద్దన్న) మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయిరి మహేందర్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్. స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ అమిరిశెట్టి తిరుపతి, సీనియర్ జర్నలిస్ట్ సామల హరికృష్ణ 1975 - 76 ఎస్సెస్సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు దూడం మధుకర్, గరిగే నరేందర్, చిలగాని లక్ష్మణ్, అల్లాడి లక్షనారాయణ, కొత్తిరెడ్డి కమలాకర్ రెడ్డి, కామని శంకర్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా స్వేరోస్ డే సంబరాలు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలంలోని మొలంగూర్ గ్రామంలో గురుకుల వ్యవస్థాపకులు ఎస్.ఆర్. శంకరన్ జయంతి సందర్భంగా బుధవారం జిల్లా ప్రధాన కార్యదర్శి మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వేరోస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాతంగి మారుతి స్వేరో జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ఆర్. శంకరన్ సామాజిక న్యాయం, సమానత్వం, బహుజన అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన నిరంతరం కృషి చేసిన సేవామూర్తి అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పటికి శంకరన్ హృదయం ఎల్లప్పుడూ బాబాసాహెబ్ అంబేద్కర్ సిద్ధాంతాల ఆశయ సాధన వైపే మొగ్గిందని తెలిపారు. శంకరన్ స్థాపించిన గురుకుల వ్యవస్థలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ 2012లో స్వేరో సిద్ధాంతాన్ని రూపొందించారని, ఈ సిద్ధాంతం సామాజిక న్యాయం కోసం కొత్త దిశను చూపిందని అన్నారు. అందుకే ఎస్ఆర్. శంకరన్ జన్మదినమైన అక్టోబర్ 22ను స్వేరోస్ ఆవిర్భావ దినంగా జరుపుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో దాసరపు శివ సాయి, గోపికృష్ణ, శివ సాయి, ప్రభాస్, శ్రీకాంత్, ఓదెలు పాల్గొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య,రాయికల్**

మండలం లోని పలు గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన పలువురి కుటుంబాలను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పరామర్శించారు.మండలం లోని చింతలూరు మాజీ ఉప సర్పంచ్,బషీర్ పల్లి కి చెందిన కిషన్ నాయక్ భార్య కాంత అనారోగ్యం తో మరణించగా వారి కుటుంబ సభ్యులను,ఇటిక్యాల గ్రామానికి చెందిన సోమ రాజిరెడ్డి భార్య రాధ గుండె పోటు తో మరణించగా వారి కుటుంబ సభ్యులను,రాయికల్ మాజీ ఎంపిటిసి

## పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా విద్యార్థులకు పోలీస్ అవగాహన కార్యక్రమం

**సూర్య యైటింక్లయిన్ కాలనీ**

పోలీస్ అమరవీరుల దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే) సందర్భంగా గోదావరి ఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాదరావు నేతృత్వంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమ ంలో, సిఐ విద్యార్థులకు స్కూల్ దశ నుండే పోలీస్ చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు.విద్యార్థులు పోలీస్ స్టేషన్లో రిసెప్షన్, లాక్ అప్, కోర్ట్ రూమ్, కంప్యూటర్ రూమ్, హెచ్ఎఫ్ సెట్, క్రైమ్ ఫైల్స్, 5S, CCTNS వంటి సౌకర్యాలు పోలీస్ స్టాఫ్ నిర్వర్తించే విధుల గురించి ప్రత్యక్ష అవగాహన పొందారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాద రావు, ఎస్ఐ ఎండి అహ్మదుల్లా, సిబ్బంది ఎండి యాకూబ్ హెచ్ సి, సిహెచ్ రాజయ్య, జే వెంకటేష్, ఎన్ కళ్యాణ్, ఏం కనకయ్య, ఏం పూర్ణ చందర్, సిహెచ్ రామచంద్రం, రాజ్ కుమార్, అఫ్రోజ్, ఏం మల్లేశ్వరి, ఎం శ్రీలత, కే అనుష, వీ అంజలి పాల్గొన్నారు. స్థానిక శాంతినికేతన్ స్కూల్, స్పందన స్కూల్, సింగరేణి స్కూల్ విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆగిన కస్తూరిబా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం

### - విచారణ జరుపుతున్నాం:-తహసీల్దార్ సుమన్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని పన్నూర్ గ్రామంలోని కస్తూరి భా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం మధ్యంతరంలో ఆగింది. ప్రహరీ గోడ నిర్మాణానికి మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో కలెక్టర్ కోయ శ్రీహర్ష రూ.44 లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ నిధులతో విద్యా సంక్షేమ మౌళిక వసతుల శాఖ డిఈ అశోక్ కుమార్, ఏఈ కుందారపు నరేష్ ల ఆధ్వర్యంలో కాంట్రాక్టర్ ప్రేమ్ కుమార్ పనులు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మధ్యంతరంలో ప్రహరీ గోడ నిర్మాణం ఆగింది. పాఠశాల భూమి పక్కనే ఉన్న భూమి తాను కొనుగోలు చేసానని ఒక రైతు పనులు ఆపడం జరిగింది. దీంతో ప్రహరీ గోడ నిర్మాణం ఆగిపోయింది. ఈ విషయంపై తహసీల్దార్ పర్నంది సుమన్ ను వివరణ కోరగా రైతుతో మాట్లాడమని, వారం రోజుల గడువు తీసుకున్నారని తెలిపారు. విచారణ జరుగుతుందని తెలిపారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలిలి

### - వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి అన్నదాతను ఆదుకోవాలి

### - ఏలేటి నర్సింహారెడ్డి

**సూర్య, కొడిమ్యాల**

ఇటీవలి వాతావరణ మార్పుల కారణంగా రాష్ట్రవ్యాప్తం గా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని. అకాల వర్షాలకు కొడిమ్యాల మండలం లో పంటలు దెబ్బతిన్నాయని. రైతులు కష్టపడి పండించిన వడ్లను విక్రయించడానికి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడం తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. ప్రభుత్వం వెంటనే అన్ని మండలాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని. రైతులు నష్టపోకుండా, ఎటువంటి కోతలు లేకుండా ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలి. రైతు చెమట చిందించిన ప్రతి గింజకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించాలి. రైతులు ఆర్థికంగా కుంగిపోకుండా రక్షించడం ప్రభుత్వ బాధ్యత. రైతు బతికితేనే రాష్ట్రం బతుకుతుంది, దేశం అభివృద్ధి చెందుతుంది.అని రైతు ఐక్య వేదిక అధ్యక్షులు ఏలేటి నర్సింహారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు

## ప్రమాదవశాత్తు రైలు నుండి పడి మృతి

**సూర్య - పెద్దపల్లి రూరల్**



హైద్రాబాద్ నుండి భాగ్యనగర్ రైలు లో పెద్దపల్లి మండలం భోజన్నపేట గ్రామానికి చెందిన నెత్తెట్ల మల్లేష్(27) ఇంటికి వస్తుండగా ప్రమాదవశాత్తు రైలు నుండి పడి మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి జనగాం వద్ద చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు మల్లేష్ హైద్రాబాద్ లో ఓ ప్రైవేటు కంపెనీ లో ఉద్యోగం చేస్తున్నాడు. సంఘటన పై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన సుంకె రవిశంకర్..

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన ఎలగందుల ప్రకాష్ గత రెండు రోజుల క్రితం దుబాయ్ లో మృతి చెందారు. కాగాచొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ బుధవారం ప్రకాష్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రకాష్ మృతదేహాన్ని అక్కడి ఎన్నారై సభ్యుల సహకారంతో ఇండియాకు రప్పించి వారికి ఇద్దరు పిల్లలు ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్నారని తెలుసుకొని పాఠశాల యాజమాన్య ంతో మాట్లాడి పిల్లల చదువుల ఫీజులు మాఫీ చేయాలని కోరారు. దానికి యాజమాన్యం సానుకూలంగా స్పందించారు. అలాగే రాముడు మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పాకాల పాకాల ప్రశాంత్ గౌడ్ ఆత్మహత్య చేసుకోగా వదులు కుటుంబ సభ్యులను రవిశంకర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పూడూరు మల్లేశం ఎడవల్లి పాపిరెడ్డి వేల్పుల హరికృష్ణ దాసరి అరుణ్ కుమార్ సుద్దాల మల్లేశం రేణికుంట బసంతం రేణిగుంట అశోక్ దాసరి అనిల్ వేల్పుల రవి రేణికుంట శ్రావణ్ రేణిగుంట రవి రేణిగుంట ఆనంద్ దాసరి శంకర్ రేణిగుంట హరీష్ లింగంపల్లి రవి దాసరి శ్రీనివాస్ దాసరి శేఖర్ దాసరి శ్రీనివాస్ దాసరి రవీందర్ పురాణం రమేష్ తిరుమలాపూర్ మాజీ సర్పంచులు తడగొండ సత్య రాజ్ వర్మ, బక్కశెట్టి నర్సయ్య నాయకులు నర్సింబాబు బక్కశెట్టిశ్రీనివాస్అజయ్ ఖాసీం షరీఫ్ త్రినాథ్ వర్మ పాదం తిరుపతి నాయకులు పాల్గొన్నారు.

## జి ఏస్ టి తగ్గింపు తో అన్ని వర్గాలకు మేలు

### - బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు క్రిష్ణారెడ్డి

**సూర్య, చొప్పదండి**

మోడీ సర్కార్ తీసుకున్న జీఎస్టీ పన్నుల తగ్గింపుతో సబ్బులు పేస్టుల నుండి సిమెంట్ దాక టీవీల నుండి మోటార్ సైకిళ్ళు , కార్లు, ట్రాక్టర్ లు , వరి కోత మిషన్ల ధరలు తగ్గి అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి అన్నారు.బిజెపి చొప్పదండి పట్టణ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు పలు వ్యాపార వాణిజ్య సంస్థ లను సందర్శించారు.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, బిజెపి చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్, గుండేటి శివ,జిట్ట కుమార్,తాడూరి రామకృష్ణ,గుండె వెంకటేష్ ,అర్థవెల్లి శ్రీను,స్వర్గం కళ్యాణ్, గుజ్జేటి శ్రీకాంత్, పెద్ది సాగర్, బొడిగె శ్రవణ్ పాల్గొన్నారు.